జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967

కృష్ణ శనివారం 10 అక్టోబర్ 2026 సంపుటి : 01 సంచిక :267 పేజీలు : 12 వెల : 3/- PRGI No. APTEL/26/A0119,

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి చతుష్పాద

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం



- రైతులు పంట గురించి ఆలోచించాలే తప్ప ఆందోళన చెందకూడదు:
- నర్సింగోలులో చంద్రబాబు ప్రసంగం
- ప్రకాశం జిల్లాలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన సీఎం చంద్రబాబు
- 'మీ భూమి-మీ హక్కు' కింద రాజముద్రతో కొత్త పాస్‌బుక్‌ల పంపిణీ
- రూ.166 కోట్లతో పోతుల చెంచయ్య పాలేరు రిజర్వాయర్‌కు శంకుస్థాపన
- అధికారుల పనితీరుపై బహిరంగంగా సమీక్ష.. పనితీరు మెరుగుపరుచుకోవాలని ఆదేశం
- బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వ నిబద్ధతను పునరుద్ఘాటించిన ముఖ్యమంత్రి

**అమరావతి**

రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లలా పాలన సాగిస్తామని, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రకాశం జిల్లా జరుగుమల్లి మండలం నర్సింగోలులో శుక్రవారం ఆయన పర్యటించి, 'మీ భూమి – మీ హక్కు' కార్యక్రమంలో భాగంగా రైతులకు కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ, దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. రైతు పొలంలో పంట గురించి ఆలోచించాలి గానీ, తన భూమి భద్రతపై - మిగతా3లో

# "ఓట్ల దొంగతనం" జరుగుతోంది

- "ఓట్ల దొంగతనం"పై రాష్ట్రపతికి ఫిర్యాదు చేసిన విపక్షాలు
- ఆరోపణలకు ఆధారాలు సమర్పించాలని రాష్ట్రపతి కోరినట్లు వెల్లడించిన రాహుల్
- ప్రధాని, హోంమంత్రి, సీఈసీ ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేస్తున్నారని ఆరోపణ
- సీఈసీ రాజీనామా చేయాలని, బ్యాలెట్ పత్రాలతో ఎన్నికలు జరపాలని డిమాండ్
- సోమవారం సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని ప్రకటించిన విపక్ష కూటమి





## నీట్ విధానంలో మరిన్ని సంస్కరణలు

- నీట్ పరీక్ష నిర్వహణలో కీలక మార్పులు చేయాలి
- పరీక్షను ఆన్‌లైన్ విధానంలో నిర్వహించాలి
- పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ కీలక సిఫార్సులు చేసింది.
- ఇక్కడ ఎన్టీఏ పార్లమెంటుకు (లోక్‌సభ, రాజ్యసభ) జవాబుదారీగా ఉండేలా చట్టపరమైన వ్యవస్థ

## వెలిగొండ పూర్తి ఫలాలు అందించేందుకు అడుగులు

- రూ.2,847 కోట్లు ఇస్తే రెండు దశల్లోనూ నీళ్లు
- రూ.941 కోట్లతో తొలిదశ ఆయకట్టుకు నీరు
- తదుపరి పనులపై దృష్టి సారిస్తోంది.
- రూ.14,432 కోట్లకు అంచనాల సవరణ.
- జలజీవన్ మిషన్ పథకం కింద చేపట్టిన తాగునీటి సరఫరా ప్రాజెక్టును వేసవి కాలం నాటికి పూర్తి చేయాలనే సంకల్పంతో అడుగులు



**అమరావతి**

వెలిగొండ ప్రాజెక్టులో రెండు టన్నెళ్లు పూర్తి చేసి, నల్లమలసాగర్ జలాశయంలో దాదాపు 7 టీఎంసీల నీళ్లు ప్రభుత్వం నింపింది. ఇప్పుడు తదుపరి పనులపైనా దృష్టి సారిస్తోంది. వీటిని పూర్తి చేసేందుకు మరో రూ.2,847 కోట్లు అవసరమని ప్రాథమికంగా లెక్కలు - మిగతా3లో

## జెన్ జీకి భయపడుతున్న కేంద్రం

- అందుకే దిల్లీని కోటలా'– నిరసనల వేళ సీజేపీ విమర్శలు
- రాజధానిలో ఇంటర్నెట్ బంద్!
- సీఈసీ రాజీనామాను డిమాండ్ చేస్తూ అక్టోబర్ 10న దిల్లీ జంతర్ మంతర్ వద్ద సీజేపీ భారీ నిరసనలకు సిద్ధమైంది. తమకు భయపడి కేంద్రం ఆంక్షలు విధిస్తోందని ఆరోపించింది.
- మెట్రో, రైళ్లపై ఆంక్షలు– సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు






## ఏ రంగంలోనూ గుత్తాధిపత్యాన్ని భారత్ అనుమతించదు

- ఫ్రీ మార్కెట్‌లో వినియోగదారులు తమకు నచ్చిన సేవలను ఎంచుకుంటారు
- వారికి పలు ఆప్షన్లను అందుబాటులోకి తీసుకురావడం ప్రభుత్వ బాధ్యత
- కేంద్ర కమ్యూనికేషన్ శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా



## నోబెల్ శాంతి బహుమతి రాకపోవడంతో.. ట్రంప్ అసహనం

- నోబెల్ శాంతి పురస్కారం దక్కకపోవడంపై ట్రంప్ అసంతృప్తి
- విజేత నవీ పిళ్లైను విమర్శిస్తూ చేసిన పోస్టును రీషేర్

## జనసేన ఎమ్మెల్యే బాలరాజుపై పవన్ కల్యాణ్ సీరియస్



- పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజుపై విచారణకు కమిటీ
- జనసేన అధినేత పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు జారీ
- బాలరాజు వ్యవహారశైలిపై తీవ్ర అసంతృప్తితో ఉన్న పవన్
- గతంలో హెచ్చరించినా తీరు మారకపోవడంతో ఆగ్రహం
- కమిటీ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు ఉంటాయని ప్రకటన

**అమరావతి**

జనసేన పార్టీకి చెందిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజుపై వస్తున్న ఆరోపణల వ్యవహారంపై డిప్యూటీ సీఎం, పార్టీ అధినేత పవన్ కల్యాణ్ తీవ్రంగా స్పందించారు. బాలరాజుపై వచ్చిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపేందుకు పవన్ కల్యాణ్ ఒక ఉన్నత స్థాయి కమిటీని నియమిస్తున్నట్లు జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించింది. ఈ నిర్ణయం పార్టీలో అంతర్గతంగా కలకలం రేపుతోంది. గత కొంతకాలంగా ఎమ్మెల్యే బాలరాజు వ్యవహారశైలి, పనితీరుపై పవన్ కల్యాణ్ తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఇటీవల మీడియాలో ఆయనపై ఆరోపణలు - మిగతా3లో

# స్థానిక సమరానికి గ్రీన్ సిగ్నల్

- వైఎస్సార్సీపీకి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ
- స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్
- హైకోర్టు ఇచ్చిన 6 వారాల గడువులోపు నోటిఫికేషన్ ఇచ్చేందుకు సిద్ధమని రాష్ట్ర ఎన్నికల సంఘం సుప్రీంకోర్టుకు తెలిపింది.
- సర్ ప్రక్రియ పూర్తికాకుంటే పాత జాబితా ప్రకారమే ఎన్నికలు నిర్వహించుకోవాలని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం
- వార్డుల పునర్విభజన అడ్డుకోవడం, ఎన్నికలకు ఆటంకం కలిగించడమంటే ప్రజా ప్రయోజనాలను అడ్డుకోవడమేనని ధర్మాసనం వ్యాఖ్య



**అమరావతి**

వైఎస్సార్సీపీకి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. "సర్" ప్రక్రియ పూర్తయిన తర్వాతే స్థానిక ఎన్నికలు జరపాలంటూ వైఎస్సార్సీపీ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ జరిపింది. ఆ పార్టీ లేవనెత్తిన ఏ విషయాన్నీ అత్యున్నత న్యాయస్థానం పరిగణనలోకి తీసుకోలేదు. హైకోర్టు ఇచ్చిన సమయం ప్రకారం 6 వారాల గడువులోపు నోటిఫికేషన్ ఇచ్చేందుకు సిద్ధమని రాష్ట్ర ఎన్నికల సంఘం సుప్రీంకోర్టుకు తెలిపింది. అయితే నోటిఫికేషన్ విడుదలలోపు సర్ ప్రక్రియ పూర్తైతే ఆ జాబితానే ప్రామాణికంగా తీసుకోవాలని సుప్రీంకోర్టు ఎస్ఈసీకి - మిగతా3లో

## వ్యాపారానికి కాదు, గుత్తాధిపత్యానికే మేము వ్యతిరేకం

- మోదీ సర్కార్‌పై రాహుల్, ఖర్గే తీవ్ర విమర్శలు
- ప్రతి వ్యాపార సంస్థకు సమాన అవకాశాలు ఉండాలి
- రాజకీయ మద్దతుతో సాగే పెట్టుబడిదారీ విధానానికి చరమగీతం పాడాలి



# పేదల గుండె చప్పుడు కావాలి.. ఏబీ ఫౌండేషన్ లక్ష్యం!

## నిరుపేదలకు అండగా నిలవడమే ధ్యేయం

## ఏబీ ఫౌండేషన్ సేవా కార్యక్రమంలో ముఖ్య అతిథి ఆదివాసి అడ్వకేట్ మడివి రవితేజ

## సేవా కార్యక్రమాలు విస్తరించాలి.. డాక్టర్ మహేష్ బాబు ఆకాంక్ష








**కూనవరం: అక్టోబర్ 9. ప్రజా జ్యోతి** పేదల కష్టాల్లో తోడుగా నిలుస్తూ, ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు అండగా నిలవడమే ఏబీ ఫౌండేషన్ ప్రధాన లక్ష్యమని ఫౌండేషన్ చైర్మన్ కుంజా అనిల్ తెలిపారు. పోలవరం జిల్లా కూనవరం మండలంలో ఏబీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోతులగుట్ట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ)లో చికిత్స పొందుతున్న సుమారు 50 మంది రోగులకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదానం నిర్వహించారు. అలాగే చినార్కూరు గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన తుష్టి.అన్నవరం వారి కుమారుడు గత నాలుగు రోజులుగా మలేరియా టైఫాయిడ్ తో బాధపడుతూ కనీస మందులు ఖర్చులకి డబ్బులు లేని పక్షంలో ఫౌండేషన్ ని సంప్రదించగా ఆ నిరుపేద కుటుంబానికి తమ వంతు సహాయంగా రూ. 1,000 ఆర్థిక సాయం అందించారు...

**ప్రతి ఒక్కరూ పేదల కష్టాల్లో భాగస్వాములం కావాలి: కుంజా అనిల్..**

ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ కుంజా అనిల్ మాట్లాడుతూ.. "కష్టాల్లో ఉన్న ప్రతి పేదవాడి గుండె చప్పుడు ఏబీ ఫౌండేషన్ కావాలి" అనేదే తమ ఆశయమని పేర్కొన్నారు. నిరుపేద కుటుంబాలు ఆపదలో ఉన్నప్పుడు తమ వంతు సహాయం అందించేందుకు ఫౌండేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. " కడుపు నిండిన వారికి కష్టం విలువ తెలియదు.. ఆకలి వేసిన వాడికే అన్నం విలువ తెలుస్తుంది " అనే నానుడిని స్ఫూర్తిగా తీసుకుని, తాము చేసే చిన్న సహాయం కూడా పేదల జీవితాల్లో కొంత ఊరటనివ్వాలనే ఉద్దేశంతో ఫౌండేషన్‌ను ప్రారంభించినట్లు వివరించారు.

**సేవా కార్యక్రమాలను అభినందించిన అడ్వకేట్ మడివి రవితేజ**

ఫౌండేషన్ సేవా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన అడ్వకేట్ మడివి రవితేజ సంస్థ గురించి మాట్లాడుతూ నిరుపేదలకు సేవ చేయాలనే లక్ష్యంతో ఫౌండేషన్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు సహాయ సహకారాలు అందిస్తూ, సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలని ఆకాంక్షించారు. సంస్థకి ఏ రకమైన అవసరం ఉన్న తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని రవితేజ హామీ ఇచ్చారు. అలాగే సంస్థ మరింత విస్తరించాలని కోరారు..కోతులగుట్ట సీహెచ్‌సీ సూపరింటెండెంట్ డాక్టర్ మహేష్ బాబు మాట్లాడుతూలి.. ఏబీ ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో మరింత విస్తరించి, ప్రజల ఆదరణ పొందాలని ఆకాంక్షించారు. నేడు ప్రారంభమైన సంస్థ రానున్న రోజుల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, నిజమైన నిరుపేదలకు అండగా నిలుస్తూ మరింత మందికి సేవలందించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వైస్ చైర్మన్ సోడే ముత్తయ్య, ఉపాధ్యక్షుడు కిరణ్, సభ్యుడు తోడం వినోద్‌తో పాటు పలువురు స్థానికులు పాల్గొన్నారు.

# బీసీలకు రిజర్వేషన్ వస్తే తోగట వీర క్షత్రియులకు అవకాశం కల్పించాలి

**అవకాశం కల్పిస్తే పట్టణ అభివృద్ధికి కృషి చేస్తాం**



**ప్రజా జ్యోతి నందికొట్కూరు** నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ పదవి బీసీలకు రిజర్వ్ అయితే, చైర్మన్ అభ్యర్థిత్వానికి తోగట వీర క్షత్రియులకు అవకాశం కల్పించాలని అఖిల భారత తోగట క్షత్రియ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి చట్ట మురళి, శ్రీ చౌడేశ్వరి దేవాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు వీరనాల ప్రసాద్ కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నందికొట్కూరు పట్టణంలో సుమారు 700 తోగట క్షత్రియ కుటుంబాలు నివసిస్తున్నాయని తెలిపారు. తమ సామాజిక వర్గానికి అవకాశం కల్పిస్తే పట్టణ అభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తామని పేర్కొన్నారు. ఇప్పటికే పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నామని వివరించారు. ప్రజలకు అవసరమైన సేవలను అందించాలనే ఉద్దేశంతో రెండు ఫ్రీజర్ బాక్సులను ఏర్పాటు చేసి, నందికొట్కూరు పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లోనూ సేవలందిస్తున్నామని తెలిపారు. పదో తరగతి విద్యార్థులను ప్రోత్సహించేందుకు బహుమతుల పంపిణీ, మహిళల కోసం ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. అలాగే ఎవరైనా మృతి చెందినప్పుడు వారి కుటుంబాలకు రూ.5,000 ఆర్థిక సాయం అందిస్తూ సామాజిక బాధ్యతను చాటుకుంటున్నా మని వెల్లడించారు.సామాజిక సేవా కార్యక్రమాలతో ప్రజలకు చేరువగా ఉంటున్న తమకు మున్సిపల్ చైర్మన్ పదవికి పోటీ చేసే అవకాశం కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు. బీసీ రిజర్వేషన్ ఖరారైన నేపథ్యంలో తమ సామాజిక వర్గానికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.తమకు అవకాశం కల్పించని పక్షంలో ప్రజా సంఘాలు, మేధావులను కలుపుకొని స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో నిలిచే అంశాన్ని పరిశీలిస్తామని చట్ట మురళి, వీరనాల ప్రసాద్ తెలిపారు.

# ఎం.ఈ.ఎఫ్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గానికి ఘన సన్మానం



**బద్వేల్ స్టాప్ రిపోర్టర్ అక్టోబర్ 9 (ప్రజా జ్యోతి)** పోరుమామిళ్ల మాదిగ ఉద్యోగుల సమాఖ్య నూతన కార్యవర్గ సభ్యులకు ఎం.ఈ.ఎఫ్ ఆధ్వర్యంలో ఘన సన్మానం జరిగింది. స్థానిక అంబేద్కర్ భవన్‌లో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు యర్రబల్లె ఓబయ్య, జిల్లా జాయింట్ సెక్రటరీ గడిగోట బాల ఓబయ్య, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు సగిలి ఆనందరావు, ఆవులూరి గురయ్యలను సంఘం నాయకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఎం.ఈ.ఎఫ్ సీనియర్ జిల్లా నాయకులు ఈరి బాల జోజి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కమలాపురం ప్రసాద్, ఈరి జాషువా, తిరువీధి జయరాం, యంబడి ఈశ్వర్, రాయపాటి బాలయ్య, రాయపాటి పాపయ్య, దాసరిపల్లె దేవరాజు, సగిలి గురయ్య, కుళాయిప్ప, భూతపాటి ప్రభాకర్, డాక్టర్ బాలు, ఈరి అనంతయ్య, మేక పిచ్చయ్య, ఈరి ఆనందం, ఈరి విజయరావు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# జననేత జక్కంపూడి చిరస్మరణీయులు,స్వర్గీయ జక్కంపూడి రామ్మోహనరావుకు వైకాపా జిల్లా అధ్యక్షులు చిర్ల ఘన నివాళి



**ఆలమూరు అక్టోబర్, 9(ప్రజాజ్యోతి):**స్వర్గీయ జక్కంపూడి రామ్మోహనరావు చిరస్మరణీయులని, ఆయన ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసినప్పుడే ఆయనకు ఘనమైన నివాళి అని కొత్తపేట మాజీ ఎమ్మెల్యే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. స్వర్గీయ జక్కంపూడి రామ్మోహనరావు 15వ వర్ధంతిని పురస్కరించుకొని ఆలమూరు మండలం జొన్నాడ గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వైఎస్ఆర్ టియూసి సెక్రటరీ గొలుగూరి సూర్రెడ్డి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో చిర్ల తన కార్యకర్తలతో కలిసి జక్కంపూడి రామ్మోహనరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ జక్కంపూడి రామ్మోహనరావు నిత్యం ప్రజలతో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ జననేతగా చిరస్మరణీయులు అన్నారు. నిత్యం ప్రజలతో ఉండే జక్కంపూడి రామ్మోహనరావు పోరాట యోధుడిగా ఎన్నో సమస్యల పరిష్కారానికి కృషి చేశారని, ఆయన మార్గం అనుసరణీయమని, పేద ప్రజల అభివృద్ధి కోసం ఆయన చూపిన బాటలో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా అధ్యక్షుడు తమ్మన శ్రీనివాసు, ద్వారంపూడి సత్యనారాయణ రెడ్డి (దొరబాబు), కర్రి నాగిరెడ్డి, డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు, నాంద్ర నాగమోహన్ రెడ్డి, నెక్కింటి వెంకటరాయుడు (బుజ్జి), గొలుగూరి సూర్రెడ్డి, తోరాటి లక్ష్మణరావు, గుణ్ణం రాంబాబు, దియ్యన పెద్దకాపు, తోరాటి రాంబాబు, ఆకుల సాయి వరప్రసాద్ పలువురు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# గోపాల స్వామివారి గుడి వెనుక చెత్తను తొలగించాలి,పంచాయతీ సెక్రటరీని కోరిన బీజేపీ నాయకుడు సుంకర శ్రీరామ్.



**ఆలమూరు అక్టోబర్ 9(ప్రజాజ్యోతి):**ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామంలో శ్రీ మదన గోపాల స్వామివారి ఆలయం వెనుక పేరుకుపోయిన చెత్తను తక్షణమే తొలగించి, స్థానికులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని బీజేపీ ఆలమూరు మండల అధ్యక్షుడు సుంకర శ్రీరాములు(శ్రీరామ్) గ్రామ పంచాయతీ కార్యదర్శి పాలంగి రాజును కోరారు.ఆలయం వెనుక చెత్త పేరుకుపోవడంతో చుట్టుపక్కల నివసిస్తున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని శ్రీరామ్ శుక్రవారం కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన కార్యదర్శి పాలంగి రాజు, శ్రీరామ్‌తో కలిసి చెత్త పేరుకుపోయిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఒకటి రెండు రోజుల్లో చెత్తను పూర్తిగా తొలగించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు శ్రీరామ్ తెలిపారు.అదేవిధంగా,ఈ ఏరియాలో కర్రా వారి ఇంటి నుంచి దొమ్మేటి రామకృష్ణ ఇంటి వరకు సుమారు 200 మీటర్ల మేర సిమెంట్ రోడ్డు నిర్మించాలని కూడా పంచాయతీ కార్యదర్శిని కోరినట్లు ఆయన వెల్లడించారు. దీనిపై స్పందించిన కార్యదర్శి, ప్రభుత్వ నిధుల లభ్యతను బట్టి ఆ ప్రాంతంలో సీసీ రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపడతామని తెలిపినట్లు శ్రీరామ్ పేర్కొన్నారు.

# అభివృద్ధి కళ్లకు కనిపించదా



**ప్రజా జ్యోతి అక్టోబర్ 10** కూటమి ప్రభుత్వం గత రెండున్నర ఏళ్లలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు చూసి వార్వలేక వైయస్సార్సీపి నాయకులు విమర్శలు గుప్పిస్తున్నారని డిసిసిబి చైర్మన్ శివాల సూర్యనారాయణ అన్నారు మండల కేంద్రంలో గల శ్రీరామ్మూర్తి కళా ప్రాంగణంలో గురువారం విలేకరులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కూటమి ప్రభుత్వ పాలనలో ఎన్నడూ జరిగినటువంటి అభివృద్ధి పనులు ఎన్నో జరిపించామని రోడ్లు,రైతులకు త్రాగు- సాగునీరు, పింఛన్ల పెంపు, ప్రతి మారుమూల గ్రామానికి బీటీ రోడ్డు, మహిళా శక్తి పథకం తల్లికి వందనం సంవత్సరపు కాలంలో మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు పలు పథకాలను అందజేస్తుంటే చూసి వైఎస్ఆర్సిపి నాయకులు కళ్ళకు గంతులు కట్టుకున్నట్టు పలు అభివృద్ధి పనులను వార్వలేక బూటకపు సమాచారాలను చేస్తున్నారు అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా టిడిపి మండల పార్టీ అధ్యక్షులు అంబాల రాంబాబు మాట్లాడుతూ 2019 నుండి 2024 వరకు ఎత్తివేసిన అన్న క్యాంటీన్లను కొనసాగించగా ఎంతమంది పేద ప్రజల సుద్బా దను తీర్చారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తో పాటు ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. జిల్లా టిడిపి ఉపాధ్యక్షుడు నందివాడ గోవిందరావు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల కంటే ఆముదాలవలస నియోజకవర్గంలో అధిక మొత్తం నిధులు రాబట్టి ఎంతో అభివృద్ధి పనులు చేపట్టి దమ్మున్న నాయకుడిగా ప్రజల గుండెల్లో నిలిచిన ఎమ్మెల్యే మరియు పియుసి చైర్మన్ కూన రవికుమార్ పై విమర్శించే అర్హత చింతాడ రవికుమార్ కు లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు పల్లె సురేష్ , లావేటి పూర్ణారావు, తాడేల రాజారావు, పేడాడ రమణ, ఎండ రామారావు దవల సింహాచలం మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దస్తగిరి స్వామిని దర్శించుకున్న యువ నాయకుడు బచ్చల వీర ప్రతాప్



**ప్రజా జ్యోతి న్యూస్** గోపవరం పంచాయతీ పరిధిలోని కల్వకట్ట దర్గా వద్ద దస్తగిరి స్వామి పండుగ సందర్భంగా యువ నాయకుడు బచ్చల వీర ప్రతాప్, మాజీ ఎంపీటీసీ పొట్టు లక్ష్మీ రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా భక్తులతో కలిసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, పండుగ వేడుకల్లో భాగస్వాములయ్యారు.ఈ కార్యక్రమంలో నల్లబోతుల మద్దిలేటి, గురు శశిధర్ రెడ్డి, దేశిరెడ్డి గురివిరెడ్డి, మార్తాల జగన్ రెడ్డి, మౌలాలి, శ్రీను, మధు, శెట్టిపల్లె సిద్ధయ్య, బాలయ్య, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంజామల మండల తహాశీల్దార్ కార్యాలయానికి సంబంధించిన ఇఆర్ఎ లు చేపడుతున్న నిరవధిక సమ్మె కు తన సంపూర్ణ మద్దతు ప్రకటించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

**బనగానపల్లె:అక్టోబర్=09 ప్రజాజ్యోతి** గత 24 రోజుల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక నిరహార దీక్షలు చేస్తున్న ఇఆర్ ఎల మొర ఆలకించడానికి కూడా టైమ్ లేదా మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి..... రెవెన్యూ వ్యవస్థ కు పిల్లర్స్ లాంటి వారు ఇఆర్ ఎ లు.......రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న ఇఆర్ఎ ల డిమాండ్లను తమ.అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి దృష్టికి తీసుకువెళతాను అని హామీ ఇచ్చిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



# విదేశీయుల వివరాలు 24 గంటల్లోగా నమోదు చేయాలి

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**

**జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ హెచ్చరిక**

**నంద్యాల జిల్లా :బ్యూరో అక్టోబర్9 (ప్రజా జ్యోతి)**నంద్యాల జిల్లా పరిధిలో విదేశీయులకు వసతి కల్పించే హోటళ్లు, వసతి గృహాలు, అతిథి గృహాలు, అద్దె ఇళ్ల యజమానులు, ఆసుపత్రులు, విద్యాసంస్థలు తదితరులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ తెలిపారు. తమ వద్ద బస చేసే విదేశీయుల పూర్తి వివరాలను వారు వచ్చిన 24 గంటల్లోగా అంతర్జాలంలో నమోదు చేసి, సంబంధిత విదేశీయుల ప్రాంతీయ నమోదు అధికారి లేదా విదేశీయుల నమోదు అధికారి కార్యాలయానికి పంపించాలని సూచించారు.

**వివరాల నమోదు తప్పనిసరి**

విద్య, వైద్యం, పర్యాటకం, వ్యాపారం తదితర అవసరాల నిమిత్తం జిల్లాకు వచ్చే విదేశీయుల వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని ఎస్పీ స్పష్టం చేశారు. కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ నిబంధనల ప్రకారం విదేశీయులకు వసతి కల్పించే హోటళ్లు, వసతి గృహాలు, విడిది కేంద్రాలు, అతిథి గృహాలు, అద్దె ఇళ్ల యజమానులు, విద్యాసంస్థలు సంబంధిత వివరాలను నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. విదేశీయులు వచ్చిన తేదీ, వారి పాస్‌పోర్టు, వీసా తదితర వివరాలను నిర్దేశిత నమూనాలో నమోదు చేసి సమర్పించాలని సూచించారు. విదేశీయుల రాక, బస, నిష్క్రమణకు సంబంధించిన వివరాలను సంబంధిత అధికారులకు తెలియజేయాలని తెలిపారు.

**నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు**

విదేశీయుల వివరాలను నమోదు చేయడంలో నిర్లక్ష్యం వహించిన వ్యక్తులు, సంస్థలపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. నిబంధనల ఉల్లంఘనకు సంబంధించి క్రిమినల్ కేసులు నమోదు చేయడంతోపాటు జరిమానా, జైలు శిక్ష లేదా రెండూ విధించే అవకాశం ఉందని తెలిపారు. విదేశీయులకు వసతి కల్పించే యజమానులు నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని, నిర్ణీత గడువులోగా వివరాలను నమోదు చేసి సంబంధిత అధికారులకు అందజేయాలని సూచించారు. ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ స్పష్టం చేశారు.



# సంజామలను కరువు మండలంగా ప్రకటించాలి

## ఉచిత పంటల బీమా, నష్టపరిహారం అందించాలి

## వారం రోజుల్లో ప్రకటించకపోతే పెద్ద ఎత్తున దీక్షలు చేపడతాం: మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

**నంద్యాల జిల్లా:బ్యూరో అక్టోబర్9(ప్రజా జ్యోతి)** బనగానపల్లె నియోజకవర్గంలోని సంజామల మండలాన్ని కరువు పీడిత మండలంగా ప్రకటించి రైతులకు న్యాయం చేయాలని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు సంజామల మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజా సంఘాలు, రైతులు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ సాధారణ వర్షపాతంతో పోలిస్తే 53.4 శాతం తక్కువ వర్షపాతం నమోదైందని, 75 శాతం పంట నష్టం జరిగినట్లు అధికారులు నివేదిక ఇచ్చినప్పటికీ సంజామల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించకపోవడం దారుణమన్నారు. రైతులకు ఉచిత పంటల బీమా, నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. సంజామలను కరువు మండలంగా ప్రకటించాలని తాను నిరసన కార్యక్రమానికి పిలుపునివ్వగానే, సంబంధిత అధికారికి లేఖ రాసినట్లు మంత్రి ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. అక్టోబర్ 2న లేఖ రాసి, అక్టోబర్ 7న సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయడం వెనుక ఉద్దేశమేమిటని ప్రశ్నించారు. రైతుల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై, సంబంధిత మంత్రిపై ఉందన్నారు.





**వారం రోజుల్లోగా కరువు మండలంగా ప్రకటించాలి**

సంజామల మండలాన్ని వారం రోజుల్లోగా కరువు మండలంగా ప్రకటించి రైతులకు న్యాయం చేయాలని కాటసాని రామిరెడ్డి ప్రభుత్వానికి గడువు విధించారు. అప్పటిలోగా ప్రభుత్వం స్పందించకపోతే సంజామల తహశీల్దార్ కార్యాలయం ఎదుట వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున దీక్షలు చేపడతామని హెచ్చరించారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం ప్రతిపక్షంగా తాము పోరాటం చేయాల్సి వస్తోందని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి గుండం సూర్యప్రకాశ్ రెడ్డి, పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, రైతులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మన ఊరు మన జెండా కార్యక్రమం బిజెపి

**డోన్ ప్రజా జ్యోతి అక్టోబర్ 9** నంద్యాల జిల్లా డోన్ పట్టణం నందు డోన్ బిజెపి నాయకులు ఆధ్వర్యంలో మన ఊరు, మన జెండా అనే కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు డాక్టర్ అభిరుచి మధు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు,శ్రీరామ నగర్, జంగాల నగర్, గవర్నమెంట్ ఐటిఐ దగ్గర, మూడు చోట్ల జెండాలు, జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగినది, ముఖ్యఅతిథి జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ, స్థానిక ఎలక్షన్లో బిజెపి నాయకులు, కార్యకర్తలు, ఐకమత్యంతో కూటమి ప్రభుత్వానికి మద్దతు ఇచ్చి అందరికంటే బిజెపి నాయకులు ఎక్కువగా కష్టపడి ఘనవిజయం సాధించి ప్రతిచోట జెండా ఎగురవేయాలని తెలిపారు, ప్రజల్లో మమేకమై వాళ్ళ కష్టాలు తెలుసుకొని ఎప్పటికప్పుడు వాళ్ళ సమస్యలు అధికారుల చేత సమస్యలు తీరుస్తూ ప్రజల తో ఉండాలని సూచించారు, ఈ కార్యక్రమంలోపాల్గొన్న వారు ప్రధాన కార్యదర్శి, చంద్రశేఖర్,పట్టణ ఇన్చార్జిపి నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి నాగమోహన్, సందు రమణ, ట్రెజర్ యువ నాయకుడు కమలేష్, వీరేష్, దామోదర్ నాయుడు,రవి కుమార్, శ్యామ్ సుందర్ రెడ్డి, ఆర్మీ రామయ్య, టైలర్ నాగార్జున, వెంకటేష్, డోన్ బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# 50 ఏళ్ల నిబంధన పేరుతో తొలగించిన పారిశుద్ధ్య కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

**ఆధార్ కార్డుల్లో వయస్సు మార్పులపై సమగ్ర విచారణ జరపాలి**

**తొలగించిన కార్మిక కుటుంబాలకు న్యాయం చేయాలి**

**మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పారిశుద్ధ్య కార్మికుల నిరసన**

**మదనపల్లి అక్టోబర్ 09 ప్రజా జ్యోతి** మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో 50 సంవత్సరాల వయస్సు నిబంధన పేరుతో విధుల నుంచి తొలగించిన పారిశుద్ధ్య కార్మికులను యథావిధిగా విధుల్లోకి తీసుకోవాలని ఏఐటీయూసీ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు.శుక్రవారం తొలగించిన పారిశుద్ధ్య కార్మికులతో నిరసన తెలిపారు ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ, అనేక సంవత్సరాలుగా మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో పారిశుద్ధ్య సేవలు అందిస్తూ తమ కుటుంబాలను పోషించుకుంటున్న కార్మికులను వయస్సు నిబంధన పేరుతో ప్రస్తుతం పద్మావతి ఏజెన్సీ యాజమాన్యం విధుల నుంచి తొలగించడం వల్ల వారి కుటుంబాలు జీవనోపాధిని కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మికుల సేవలను, వారి కుటుంబాలజీవన పరిస్థితులను పరిగణనలోకి తీసుకోకుండా నిర్ణయాలు తీసుకోవడం సరైన పద్ధతి కాదన్నారు.ఆధార్ కార్డుల్లో వయస్సు వివరాలకు సంబంధించి మార్పులు జరిగాయనే కారణంతో కార్మికులను విధుల నుంచి తొలగించినట్లయితే, ఆ మార్పులు ఎలా జరిగాయి, వాటికి సంబంధించిన పత్రాలు ఏమిటి, అసలు వయస్సు ఎంత అనే అంశాలపై సమగ్ర విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు.కూటమి ప్రభుత్వం కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని, ముఖ్యంగా చిరకాలంగా తక్కువ వేతనాలతో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల పట్ల మానవీయ దృక్పథంతో వ్యవహరించాలని సాంబశివ అన్నారు. కార్మికులు ఎన్నో సంవత్సరాలుగా ఆసుపత్రి పరిశుభ్రత, రోగులకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడం వంటి కీలకమైన సేవలు అందిస్తున్నారని గుర్తుచేశారు. అలాంటి కార్మికులను ఒక్కసారిగా విధుల నుంచి తొలగించడం వారి కుటుంబాలపై తీవ్ర ఆర్థిక ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లక్ష్మి పార్వతి,లలిత, కృష్ణవేణి, గంగులమ్మ తదితరులు పాల్గొన్నారు




# పొందూరు నంబర్ వన్ పాఠశాల అభివృద్ధికి విశేష కృషి చేసిన కాళ్ల శ్రావణికి ఘన సన్మానం

- ఐదేళ్లపాటు ఎస్ఎంసీ చైర్మన్‌గా సేవలు
- విద్యార్థుల భవిష్యత్తు కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు నంబర్ వన్ పాఠశాల పూర్వ పాఠశాల యాజమాన్య కమిటీ (ఎస్ఎంసీ) చైర్మన్‌గా గత ఐదు సంవత్సరాలుగా విధులు నిర్వహించిన కాళ్ల శ్రావణిని నూతనంగా ఎన్నికైన పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌తో పాటు కమిటీ సభ్యులందరూ కలిసి ఘనంగా సన్మానించారు. పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల విద్యాభివృద్ధికి ఆమె అందించిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు.కాళ్ల శ్రావణి తన భర్త రాజారావు సహకారంతో గత ఐదేళ్లుగా పాఠశాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశారు.విద్యార్థులకు మెరుగైన విద్యావకాశాలు కల్పించడం, పాఠశాలలో విద్యార్థుల చేరికలను ప్రోత్సహించడం వంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. పాఠశాల అభివృద్ధిని సామాజిక బాధ్యతగా భావించి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు.విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించేందుకు పాఠశాలలో చిల్డ్రన్ లైబ్రరీలను ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించారు. యూత్ క్లబ్ బెజ్జిపురం సంస్థ సహకారంతో పాఠశాలకు ఒక వాలంటీర్‌ను ఏర్పాటు చేశారు. అదేవిధంగా చదువులో వెనుకబడిన విద్యార్థులకు అదనపు సహాయం అందించాలనే ఉద్దేశంతో పాఠశాల యాజమాన్య కమిటీ, పేరెంట్స్ కమిటీ సహకారంతో పాటు కొందరు దాతల సహాయంతో మరో వాలంటీర్‌ను నియమించేందుకు కృషి చేశారు.ఐదో తరగతి పూర్తి చేసుకుని ఆరో తరగతిలోకి ప్రవేశించే విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం జామెట్రీ బాక్సులు, పలకలు, వాటర్ బాటిళ్లు వంటి అవసరమైన వస్తువులను అందిస్తూ వారిలో చదువుపై ఆసక్తిని పెంపొందించేందుకు కృషి చేశారు. విద్యార్థుల భవిష్యత్తు, విద్యాభివృద్ధి లక్ష్యంగా అనేక కార్యక్రమాలకు తనవంతు సహాయ సహకారాలు అందించారు.. విద్యార్థుల విద్యాభివృద్ధికి, పాఠశాల ప్రగతికి ఆమె చేసిన కృషి అభినందనీయమని పేర్కొన్నారు.

# వాటర్‌ఫాల్స్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం!

**ఐదు నుంచి ఆరు రోజుల క్రితమే మృతి చెందినట్లు ప్రాథమిక అంచనా**

**బేతంచెర్ల: అక్టోబర్ 9,(ప్రజా జ్యోతి)** నంద్యాల జిల్లా బేతంచెర్ల మండల పరిధిలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం కావడం స్థానికంగా కలకలం రేపింది. ఆర్.ఎస్. రంగాపురం గ్రామ పరిధిలోని శ్రీ మద్దిలేటి స్వామి దేవాలయానికి సుమారు 1.5 కిలోమీటర్ల దూరంలో, కృష్ణగిరి వైపు ఉన్న వాటర్‌ఫాల్స్ సమీపంలో శుక్రవారం ఉదయం ఈ మృతదేహాన్ని గుర్తించారు.

**కుళ్లిపోయిన స్థితిలో మృతదేహం**

సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతుడి వయస్సు సుమారు 50 నుంచి 55 సంవత్సరాల మధ్య ఉండవచ్చని, ఐదు నుంచి ఆరు రోజుల క్రితమే మరణించి ఉండవచ్చని ప్రాథమికంగా అంచనా వేశారు. మృతదేహం పూర్తిగా కుళ్లిపోయి గుర్తుపట్టలేని స్థితిలో ఉండటంతో మృతుడి వివరాలను గుర్తించడం కష్టతరంగా మారింది.

**పోలీసుల దర్యాప్తు**

ఈ ఘటనపై బేతంచెర్ల పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ రమేష్ బాబు కేసు నమోదు చేశారు. సీఐ డి. వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో మృతుడి గుర్తింపుతో పాటు మరణానికి గల కారణాలను తెలుసుకునేందుకు దర్యాప్తు కొనసాగుతోంది.

**మృతుడి వివరాలు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి**

గుర్తుతెలియని మృతుడి వివరాలు తెలిసినవారు లేదా తమ కుటుంబ సభ్యులు ఎవరైనా కనిపించకుండా పోయినట్లయితే బేతంచెర్ల పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని పోలీసులు కోరుతున్నారు.

# కేవీఎస్ డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ డే లో పాల్గొన్న కంబాల.....

**విద్యార్థులకు బహుమతులు, నగదు పంపిణీ....**





**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి)అక్టోబర్ 09:** గోకవరం మండలం వీర్లంకపల్లి జంక్షన్ నుంచి అచ్యుతాపురం వెళ్లే రహదారిలో నూతనంగా నిర్మించిన కోళ్ల వీర స్వామి (కే.వీ.ఎస్) డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఫ్రెషర్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలిత ఆయన కళాశాల విద్యార్థులు, యాజమాన్యం, సిబ్బంది, ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి దేశభక్తిని, సంప్రదాయాలను పెంపొందించుకోవాలని, సూచించారు. క్రమశిక్షణ పెద్దలపై గౌరవంతో వ్యవహరించాలన్నారు. ఇప్పుడు మనం చూస్తున్న శాస్త్ర సాంకేతిక విజ్ఞానం మన వైదిక ధర్మంలో ఎప్పుడో పొందుపరిచారని, ఈ విషయాన్ని విద్యార్థులు కూడా లోతుగా పరిశీలించాలన్నారు. మన సాంప్రదాయంలో కనిపించే కట్టు , బొట్టులో కూడా శాస్త్రీయత ఉందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపయోగపడే ఎన్నో శాస్త్ర సాంకేతిక అంశాలు, పురాణ ఇతిహాసాల్లో పొందుపరిచిన అంశాలతో ఉటంకిస్తూ సందేశాత్మక సందేశాన్ని అందజేశారు. అదేవిధంగా కేవీఎస్ సంస్థ వార్షికోత్సవ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో గెలిపొందిన విజేతలకు కంబాల శ్రీనివాసరావు చేతుల మీదుగా ట్రోఫీలు , ప్రశంసా పత్రాలు, క్రీడా కారులకు ఒక్కరికి 1,000 రూపాయలు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. అనంతరం కళాశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, సిబ్బంది, కంబాల శ్రీనివాసరావుని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కే వి.ఆర్ విద్యాసంస్థల అధినేత కోళ్ల అచ్యుత రామారావు, అడ్మినిస్ట్రేషన్ రెడ్డి బాబు, కళాశాల ప్రిన్సిపాల్ పి.వీ.వీ ప్రసాద్, కళాశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## ఎండీఓ ఆదేశాలతో చొప్పెల్ల వాటర్ ట్యాంక్ పరిసరాల శుభ్రత,పరిశుభ్రత పనులపై ఎండీఓ ఏ రాజు సంతృప్తి.



**ఆలమూరు అక్టోబర్ 9(ప్రజాజ్యోతి):** ఆలమూరు మండల ఎండీఓ ఏ రాజు ఆదేశాల మేరకు ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామంలోని వాటర్ ట్యాంక్ పరిసరాలను పంచాయతీ సిబ్బంది శుభ్రం చేశారు. ఈ నెల 6వ తేదీన చొప్పెల్ల గ్రామంలో పర్యటించిన ఎండీఓ, చొప్పెల్ల గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి ఏ. రాజు వాటర్ ట్యాంక్ పరిసరాల్లో తుప్పలు, పిచ్చిమొక్కలు పెరిగి ఉండటాన్ని గమనించారు. దీంతో పరిసరాలను శుభ్రం చేయించాలని సిబ్బందికి తగిన సూచనలు చేశారు. ఎండీఓ ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శి పాలంగి రాజు పర్యవేక్షణలో సిబ్బంది వాటర్ ట్యాంక్ చుట్టూ ఉన్న తుప్పలు, పిచ్చిమొక్కలను తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. శుక్రవారం మరోసారి ఆ ప్రాంతాన్ని సందర్శించిన ఎండీఓ ఏ. రాజు, చేపట్టిన పరిశుభ్రత పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామంలో పారిశుధ్య నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ మొగిలి వంశీకృష్ణ, పంచాయితీ కంప్యూటర్ ఆపరేటర్ సుంకర సాయి, ట్యాంక్ ఆపరేటర్ సిద్ధాని లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## చెన్నూర్ లోని రామలింగ చౌడేశ్వరి ఆలయం దసరా ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి



**ప్రజా జ్యోతి చెన్నూరు అక్టోబర్ 9,** చెన్నూరు లోని పడమటి వీధిలో వెలసిన శ్రీశ్రీశ్రీ రామలింగ చౌడేశ్వరి ఆలయం నందు దసరా ఉత్సవాలకు ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ అన్ని శ్రీరామమూర్తి, ఆలయ కమిటీ సభ్య ,రెడ్డి గంగవరపు వెంకటేశ్వర్లు, రామాయణంలో తెలిపారు. ప్రతి సంవత్సరం జరిగే ఉత్సవాల మాదిరిగానే, చలువ పందిర్లు, లైటింగ్, భక్తులకు మంచి నీరు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేశామని కమిటీ సభ్యులు తెలిపారు. 11 తేదీన ఆదివారం శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి ఆలయంలో రాజరాజేశ్వరి దేవి అలంకరణ, 12 తేదీ సోమవారం అన్నపూర్ణ దేవి అలంకరణ, 13 తేదీన మంగళవారం బాల త్రిపుర సుందరి దేవి అలంకరణ, 14వ తేదీ బుధవారము సంతన లక్ష్మీదేవి అలంకరణ,1515వ తేదీ శ్రీ గాయత్రీ దేవి అలంకరణ, 16వ తేదీ శుక్రవారం సరస్వతి దేవి అలంకరణ, 17వ తేదీ శనివారం శ్రీ లలితా దేవి అలంకరణ,18 తేదీన ఆదివారం మహి శాస మర్దిని అలంకరణ,19 తేదీన సోమవారం శ్రీ భవానీ దేవి అలంకరణ 20వ తేదీన మంగళవారం శ్రీ విజయలక్ష్మి అలంకరణ మరియు గ్రామోత్సవం ఉంటుందని, జ్యోతుల ఉత్సవము జరుగుతాయని భక్తులు పాల్గొని అమ్మవారికి కృపకు పాత్రులు అవుతారని వారు కోరారు.

## నేడు విద్యుత్ అంతరాయం

**ప్రజా జ్యోతి చెన్నూరు అక్టోబర్ 9** చెన్నూరు మండల పరిధిలోని విద్యుత్ సబ్స్టేషన్ లో మరమ్మతుల కారణంగా రెండవ శనివారం 10 తేదీ ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని చెన్నూరు విద్యుత్ సబ్స్టేషన్ మండల ఏఈ రామలింగారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు 33 కెవి, 11 కె.వి., ఎల్ టి , లైన్లో, ట్రాన్స్ఫారంలో మరమ్మత్తుల కోసం విద్యుత్తుల అంతరాయం ఏర్పడుతుందని ఆయన అన్నారు. మండల వ్యాప్తంగా విద్యుత్ నిలిపివేయడం జరుగుతుందని ఇది ప్రజలు గమనించాలని కోరారు.

## ఎస్ ఎం సి ఎన్నికలలో టిడిపిదే ఘన విజయం



**సరుబుజ్జిలి అక్టోబర్ 9 ప్రజాజ్యోతి రాష్ట్ర** విద్యాశాఖ ఆదేశాలతో నిర్వహించిన స్కూల్ మేనేజ్మెంట్ ఎన్నికలలో ఆమదాలవలస నియోజకవర్గంలో టీడీపీ దే పైచేయిగా కనిపించింది శుక్రవారం జరిగిన రెండవ విడత ఎస్ఎంసి ఎన్నికలలో సరుబుజ్జిలి ఆమదాలవలస మున్సిపాలిటీ మెట్టెక్కివలస ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కూటమి బలపరిచిన అభ్యర్థులు మురబందల జయమ్మ రాచకొండ స్వాతి చైర్మన్గా ఎన్నికైనారు సరుబుజ్జిలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎస్ ఎం సి ఎన్నికను ప్రధాన టిడిపి వైసిపి పార్టీలు మధ్య తీవ్ర పోటీ ఏర్పడింది గత నెల 29న జరిగిన ఎన్నికలు అనివార్య కారణాల వల్ల వాయిదా పడడంతో రెండవసారి శుక్రవారం నిర్వహించవలసి వచ్చింది ఈ ఎస్ ఎం సి ఎన్నికలలో గత రెండు రోజుల ఎన్నికల ప్రచారాలలో జిల్లా స్థాయి ఇరు పార్టీల నాయకులు పాల్గొనడమే కాకుండా ఎన్నికి జరిగిన ప్రాంతంలో హాజరవటం విశేషం శుక్రవారం జరిగిన సరుబుజ్జిలి ఎస్ఎంసి ఎన్నికలలో 79 మంది తల్లిదండ్రులు హాజరై చేతులు ఎత్తగా టిడిపి అనుకూల జయమ్మకు 51 మంది మద్దతు తెలిపారు అలాగే అనివార్య కారణాలవల్ల వాయిదా పడ్డ మెత్తెక్కివలస మున్సిపల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎన్నికలలో రాచకొండ స్వాతిని ఎస్ఎంసి చైర్మన్గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది దీంతో ఆమదాలవలస మండలం మున్సిపాలిటీ పరిధిలోని 109 ప్రభుత్వ పాఠశాల ఎన్నికలు పూర్తికాగా వీటిలో అత్యధిక స్థాయిలో టిడిపి బలపరిచిన అభ్యర్థులు ఉండడం విశేషం అలాగే సరుబుజ్జిలి మండలంలోని 49 పాఠశాలలకు గాను 46 పాఠశాలలు ఎన్నికలు పూర్తిచేసుకుని టిడిపి ది పైచేయిగా నిలిచింది పురుషోత్తవరం ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాల బుడ్డి వలస ప్రాథమిక పాఠశాల ఎన్నికలు మళ్లీ వాయిదా పడ్డాయి

## చొప్పెల్ల గ్రామంలో కొత్తూరు వీధికి డ్రైనేజీ సౌకర్యం కల్పించాలని పంచాయతీ సెక్రటరీ కి వినతిపత్రం ఇచ్చిన గ్రామస్థులు

**ఆలమూరు అక్టోబర్ 9(ప్రజాజ్యోతి):** ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామంలోని కొత్తూరు వీధిలో సుమారు 25 కుటుంబాలకు గత 40 ఏళ్లుగా డ్రైనేజీ సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్థులు తెలిపారు. వెంటనే డ్రైనేజీ సౌకర్యం కల్పించాలని కోరుతూ శుక్రవారం చొప్పెల్ల గ్రామ పంచాయతీ సెక్రటరీ పాలంగి రాజుకు వినతిపత్రం అందజేశారు. చొప్పెల్ల గ్రామంలోని కొత్తూరు వీధి మెయిన్ రోడ్డులో ఆకుల నారాయుడు ఇంటి నుంచి బొర్రా వీర్రాఘవులు ఇంటి వరకు సుమారు 25 కుటుంబాలు నివసిస్తున్నాయని గ్రామస్థులు తెలిపారు. ఇళ్లలో వినియోగించిన మురుగునీరు వెళ్లేందుకు సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. మురుగునీరు వెళ్లేందుకు సరైన మార్గం లేకపోవడంతో దోమల బెడద, దుర్వాసనతో పాటు అనారోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిరోజూ ఇళ్లలోని వాడుక నీటిని బకెట్లతో మోసుకెళ్లి దూరంగా పారబోయాల్సి వస్తోందని, దీంతో ముఖ్యంగా వృద్ధులు, మహిళలు తీవ్ర అవస్థలు పడుతున్నారని తెలిపారు. తమ డ్రైనేజీ సమస్యను ఎమ్మెల్యే బండారు సత్యానందరావు,డీసీ చైర్మన్ మెర్ల గోపాలస్వామి దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు గ్రామస్థులు పంచాయతీ సెక్రటరీ కి చెప్పారు. తమ ఇళ్లకు ఉత్తరం వైపున ఉన్న తుపాకులగూడెంలో డ్రైనేజీ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిసిందని,తమ ఇళ్లకు సరిహద్దుగా నిర్మించనున్న ఆ డ్రైనేజీకి కొత్తూరు వీధిలోని 25 కుటుంబాల ఇళ్ల వాడుక నీరు వెళ్లేలా అనుసంధానం చేసేందుకు అనుమతి ఇప్పించాలని పంచాయతీ సెక్రటరీ ని కోరారు. దీంతో సుమారు నాలుగు దశాబ్దాలుగా కొనసాగుతున్న తమ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, అధికారులు సానుకూలంగా స్పందించి డ్రైనేజీ సౌకర్యం కల్పించాలని కొత్తూరు వీధి నివాసులు విజ్ఞప్తి



చేశారు. పంచాయతీ సెక్రటరీ ని కలిసిన వారిలో అంబటి సూరిబాబు, అంబటి వెంకటేశ్వరరావు (స్వామి), అయిల వెంకటేశ్వర్లు, తోరాటి శ్రీను ఉన్నారు.

## బాధిత యువకుడికి వసుధ ఫౌండేషన్ అండ

### శస్త్రచికిత్స కోసం రూ.10 వేల ఆర్థిక సాయం

### డీఎస్పీ చేతుల మీదుగా చెక్కు అందజేత

**ఎటపాక, అక్టోబర్ 9 (ప్రజాజ్యోతి):** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎటపాకకు చెందిన అభిలాష్ అనే యువకుడికి వసుధ ఫౌండేషన్ మానవతా దృక్పథంతో బాసటగా నిలిచింది. అతని అత్యవసర శస్త్రచికిత్స నిమిత్తం సంస్థ తరపున రూ. 10,000 ఆర్థిక సహాయం అందించారు. ఇటీవల ద్విచక్ర వాహనంపై వెళ్తూ ప్రమాదవశాత్తు కిందపడటంతో అభిలాష్ తలకు బలమైన గాయమై రక్తం గడ్డకట్టింది (బ్లడ్ క్లాట్). పరిస్థితి విషమంగా ఉండటంతో కుటుంబ సభ్యులు అతడిని మెరుగైన వైద్యం కోసం గుంటూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రి కి తరలించారు. అత్యవసర శస్త్రచికిత్సకు అవసరమైన ఆర్థిక స్తోమత లేకపోవడంతో బాధితుడి కుటుంబ సభ్యులు వసుధ ఫౌండేషన్‌ను సంప్రదించి సహాయం కోరారు. వారి దీనస్థితిపై వెంటనే స్పందించిన వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట రామరాజు, బాధితుడికి రూ. 10,000 తక్షణ ఆర్థిక సాయం అందించాలని ఉమ్మడి జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజును ఆదేశించారు. ఈ మేరకు చింతూరు డీఎస్పీ



కె. ఉదయ పావని చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు రూ. 10 వేల చెక్కును అందజేశారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలో ముందుండే వసుధ ఫౌండేషన్ సేవలను డీఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎటపాక సీఐ వి. కృష్ణ, ఎస్సై జి. అప్పలరాజు, వసుధ ఫౌండేషన్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని 24వ రోజు రిలే నిరాహార దీక్ష

**ఆలమూరు అక్టోబర్ 9(ప్రజాజ్యోతి):** గ్రామ రెవెన్యూ సహాయకుల (వీఆర్ఏల) న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, ఆలమూరు మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఉన్న ధర్నా చౌక్‌లో శుక్రవారం 24వ రోజు రిలే నిరాహార దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలమూరు మండల గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం అధ్యక్షుడు తాతపూడి ఇస్సాక్ మాట్లాడుతూ, వీఆర్ఏల న్యాయమైన కోరికలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న విధంగా వీఆర్ఏలకు పే స్కేల్ వర్తింపజేయాలని, అర్హులైన వారికి పదోన్నతులు కల్పించాలని కోరారు. విధి నిర్వహణలో లేదా ఇతర కారణాలతో మరణించిన వీఆర్ఏల కుటుంబాల్లో అర్హులైన ఒకరికి కారుణ్య నియామకం కల్పించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించి, వీఆర్ఏలకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో సంఘం




అధ్యక్షుడు తాతపూడి ఇస్సాక్, కార్యదర్శి కంతేటి శివరామారావు, ఉపాధ్యక్షుడు భువనగిరి ఏసు, సలహాదారు గూనపల్లి నాగేశ్వరరావు, కోశాధికారి కుందేటి శ్రీను, సభ్యులు యార్లగడ్డ జీవరత్నం, ఏడిద వెంకటాద్రి, బూరీగ మంగా లక్ష్మి, చోడవరపు రామలక్ష్మి, కోట లక్ష్మి, షేక్ బషీర్ బీబీతో పాటు పలువురు మండల వీఆర్ఏలు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంది

**బుట్టాయగూడెం అక్టోబర్ 09:-ప్రజాజ్యోతి):-** పోలవరం నియోజకవర్గంలోని ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని పోలవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు అన్నారు. మండలంలోని బూసరాజుపల్లి నియోజకవర్గం టిడిపి క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని



నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన ప్రజలు, మహిళలు రైతులు తమ వ్యక్తిగత, సామాజిక సమస్యలను ట్రైకార్ చైర్మన్ శ్రీనివాసులు దృష్టికి తీసుకువచ్చారు. దీనిలో భాగంగా ప్రజల నుంచి వచ్చే అర్జీలను స్వీకరించిన ఆయన వాటిని క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా బొరగం శ్రీనివాసులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ప్రతి ఒక్కరి సమస్యకు న్యాయం జరుగుతుందన్నారు. ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని వాటిని పరిష్కరించడమే ధ్యేయంగా ఈ గ్రీవెన్స్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ పోలవరం సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతాం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ పొట్టా రామారావు, నియోజకవర్గం తెలుగుయువత అధ్యక్షులు యల్లపు సురేష్, కొయ్యలగూడెం మండలం ప్రధాన కార్యదర్శి చిటికిన బాలగంగాధర్,కేతిరెడ్డి స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాన్ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు.




**నంద్యాల:అక్టోబర్=09ప్రజాజ్యోతి** నాపై నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతను గౌరవంగా స్వీకరిస్తూ, జనసేన పార్టీ బలోపేతానికి, ప్రజాసేవకు నా వంతు కృషి చేస్తానని తెలియజేస్తున్నాను. ఈ అవకాశాన్ని కల్పించిన పార్టీ అధిష్ఠానానికి, నాయకులకు, జనసైనికులకు హృదయపూర్వక కృతజ్ఞతలు. కూటమి అభ్యర్థులు 100% స్ట్రైక్ రేట్ తో గెలుపొందుటకు నిరంతరం శ్రమిస్తూ, ప్రజల ఆశయాల సాధనకు అంకితభావంతో పనిచేస్తాను.... మీ జాఫరున్నీస

## తొట్టిగారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు ఉచిత వైద్య సేవలు



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 9 (ప్రజాజ్యోతి)** బద్వేల్ మండలం తొట్టిగారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ జి. రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంజీవిని ప్రైవేట్ ఆసుపత్రి ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ శివలత పాల్గొని గర్భిణులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆసుపత్రి యాజమాన్యం తరపున డాక్టర్ సుమన్ ఆధ్వర్యంలో గర్భిణులకు అల్పాహారం, పోషకాహారం అందించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ, సురక్షిత ప్రసవం కోసం గర్భిణులు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. రక్తహీనత, రక్తపోటు, మధుమేహం వంటి సమస్యలను ముందుగానే గుర్తించి తగిన చికిత్స పొందాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో తల్లి--బిడ్డ ఎక్స్‌ప్రెస్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లవచ్చని, అవసరమైనప్పుడు 108 వాహన సేవలను వినియోగించుకోవాలని అవగాహన కల్పించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన పరీక్షలు, రక్తం ఎక్కించడం, ఐరన్ సుక్రోజ్ ఇంజెక్షన్లు వంటి సేవలు అందుబాటులో ఉంటాయని వివరించారు. డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి. వెంగయ్య మాట్లాడుతూ, గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ చేయడం చట్టరీత్యా నేరమని తెలిపారు. బాల్యవివాహాలను అరికట్టాలని, చిన్న వయసులో గర్భం దాల్చడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని గర్భిణులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సహాయకుడు వి. జనార్దన్‌రావు, గ్రామ ఆరోగ్య సహాయకులు, ఏఎన్ఎంలు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, ఆశా కార్యకర్తలు, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలను ప్రారంభించిన ఐ టి డి ఏ పిఓ నరేంద్ర పడాల్



**చింతూరు అక్టోబర్ 9 ప్రజాజ్యోతి ప్రతినిధి రాజుపూసం** మండలంలోని నేలకోట గ్రామంలో సమారిటన్స్ ఫర్ ది నేషన్ అనే స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శిధిలావస్థలో ఉన్న ప్రాథమిక పాఠశాల భవనాన్ని పునరుద్ధరణ చేశారు. ఆ భవనాన్ని శుక్రవారం చింతూరు ఐటిడిఎ పిఓ నరేంద్ర పడాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ పీవో మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో విద్యారంగా అభివృద్ధికి మరింత ప్రాధాన్యత ఇస్తూ ఏజెన్సీ ప్రాంతంలోని ఇతర పాఠశాల ల అభివృద్ధికి ప్రభుత్వం తో పాటు సమారటన్ ఫర్ ది నేషన్ లాంటి స్వచ్ఛంద సేవా సంస్థల సహకారంతో ప్రత్యేక దృష్టి సారిస్తామని అన్నారు. ఈ సందర్భంగా సమారిటన్ పర్ ది నేషన్ సంస్థ వ్యవస్థాపకులు పి రామ్ కుమార్ మాట్లాడుతూ గిరిజన విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించే లక్ష్యంతో సమారిటన్ ఫర్ ది నేషన్ అనే సంస్థ పని చేస్తుందని తెలిపారు. నేలకోట ప్రాథమిక పాఠశాల భవనం శిథిలావస్థలో ఉండగా తమ దృష్టికి వచ్చిందని, ఈ పాఠశాలలో 38 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని పాఠశాలలో మౌలిక వసతులతో పాటు అభివృద్ధి చేయాలని సంకల్పంతో ఈ పాఠశాలని పునరుద్ధరించామని పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా సదుపాయాలు కల్పించి,వారి భవిష్యత్తుకు పునాది వేయడమే తమ లక్ష్యం అని రామ్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మోతుగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య అధికారి డాక్టర్ నీల్ వాసు, వైద్య సిబ్బంది, గూడూరు, కొత్తపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శులు తో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ భూపతి తదితరులు పాల్గొన్నారు.

## సి ఇ సి జ్ఞానేష్ కుమార్‌పై వచ్చిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలి

**-ఎన్ హెచ్ ఆర్ ఏ సి సి జిల్లా చైర్మన్ నడపల సోమరాజు-**

**బుట్టాయగూడెం అక్టోబర్ 09:-(ప్రజాజ్యోతి):-** కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సి ఇ సి) జ్ఞానేష్ కుమార్‌పై వస్తున్న ఆరోపణలపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ జరిపించాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ యాంటీ క్రైమ్ కంట్రోల్ కౌన్సిల్ ఇండియా (ఎన్.హెచ్.ఆర్.ఎ.సి.సి) ఏలూరు జిల్లా చైర్మన్ నడపాల సోమరాజు కోరారు.ఈ సందర్భంగా శుక్రవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల సంఘానికి అత్యంత కీలకమైన బాధ్యత ఉందన్నారు.



ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు నమ్మకం కలిగేలా ఎన్నికల సంఘం వ్యవహరించాలని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణలో పారదర్శకత,నిష్పక్షపాత వైఖరి, రాజ్యాంగ విలువలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.జ్ఞానేష్ కుమార్‌పై వస్తున్న ఆరోపణల్లో వాస్తవాలు ఉన్నాయా లేదా అనే విషయాన్ని నిష్పక్షపాతంగా పరిశీలించాలని ఆయన కోరారు. ఆరోపణలు నిజమని విచారణలో తేలితే, చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. అదే సమయంలో, ఆరోపణలకు సంబంధించిన వాస్తవాలు ప్రజలకు తెలిసేలా సంబంధిత వివరాలను అధికారికంగా వెల్లడించాలని డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్యంలో రాజ్యాంగబద్ధమైన సంస్థలపై ప్రజలకు విశ్వాసం ఉండటం ఎంతో ముఖ్యమని ఆయన అన్నారు. ఉన్నత పదవుల్లో ఉన్న వ్యక్తులపై ఆరోపణలు వచ్చినప్పుడు వాటిని రాజకీయ కోణంలో మాత్రమే చూడకుండా,వాస్తవాల ఆధారంగా పరిశీలించాలని అభిప్రాయపడ్డారు.విచారణ పూర్తయ్యే వరకు ఎవరినీ దోషిగా నిర్ధారించకూడదని,న్యాయపరమైన విధానాలను గౌరవించాలని పేర్కొన్నారు.దేశ ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ విలువల నిలబెట్టడం, ప్రజలకు న్యాయం జరిగేలా చూడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన అన్నారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం మరింత బలపడేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని నడపాల సోమరాజు కోరారు.

## సెలవుల్లో 'కార్పొరేట్' దందా..వినతి!

**దసరా సెలవుల్లో అదనపు తరగతులు నిర్వహిస్తే ఊరుకోం: హెచ్చరిక**

**అక్టోబర్ 10 నుంచి 21 వరకు పాఠశాలలు మూసివేయాలని డిమాండ్**



**పోరుమామిళ్ల అక్టోబర్ 09 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** పోరుమామిళ్ల ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిన దసరా సెలవుల్లో కూడా పాఠాలు చెప్తూ విద్యార్థులపై తీవ్ర మానసిక ఒత్తిడి పెంచుతున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా స్టూడెంట్ ఫెడరేషన్ డిమాండ్ చేసింది. పోరుమామిళ్ల పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా అక్టోబర్ 10 నుండి 21 వరకు దసరా సెలవుల్లో అదనపు తరగతులు (స్పెషల్ క్లాసెస్) నిర్వహించేందుకు ప్రైవేట్ యాజమాన్యాలు యత్నిస్తున్నాయని, వీటిని తక్షణమే నిలిపివేసేలా ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ శుక్రవారం మండల విద్యాశాఖ అధికారి (వీజూ)కి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. పండుగ సెలవులనేవి విద్యార్థులు కుటుంబంతో గడపడానికి, మానసిక ఉపశమనం పొందడానికి ఉద్దేశించినవని తెలిపారు. లాభాపేక్షతో ప్రైవేట్ విద్యాసంస్థలు సెలవుల్లో క్లాసులు నిర్వహిస్తూ విద్యార్థుల హక్కులను కాలరాస్తున్నాయని మండిపడ్డారు. నిబంధనలు అతిక్రమించి తరగతులు నిర్వహించే పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలని విద్యాశాఖ అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల మండల సంయుక్త కార్యదర్శి జెబిఉల్లా, పట్టణ సంయుక్త కార్యదర్శి ఎస్. చందు, పట్టణ ఉపాధ్యక్షుడు ఎస్.కె. బాషా, ఎస్.కె. అర్షద్‌తో పాటు పలువురు విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల వేళ బి సి వై పార్టీలో భారీగా చేరికలు

## కర్నూలు అంబేద్కర్ భవన్‌లో రాష్ట్ర స్థాయి సమన్వయ సమావేశం

**హోళగుంద, అక్టోబర్ 9, ప్రజా జ్యోతి న్యూస్ –** స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని భారత చైతన్య యువజన పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసే దిశగా పార్టీ నాయకత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి సమన్వయ కమిటీ పర్యటనలో భాగంగా శుక్రవారం కర్నూలు నగరంలోని అంబేద్కర్ భవన్‌లో సమన్వయ సమావేశం నిర్వహించారు.కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎల్లార్తి అర్జున్ వాల్మీకి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో వివిధ నియోజకవర్గాలకు చెందిన పలువురు నాయకులు, యువకులు బి సి వై పార్టీలో చేరారు. రాష్ట్రవ్యాప్తంగా ఉమ్మడి జిల్లాల్లో పర్యటిస్తున్న 18 మంది రాష్ట్ర స్థాయి సమన్వయ కమిటీ సభ్యుల పర్యటనలో భాగంగా ఈ సమావేశం నిర్వహించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.ఈ సందర్భంగా రాష్ట్ర సమన్వయ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు నూతనంగా పార్టీలో చేరిన వారికి స్వాగతం పలికారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పార్టీని ప్రజల్లోకి మరింత విస్తరించడంతో పాటు, వివిధ ప్రాంతాల్లో పార్టీ కార్యకలాపాలను సమన్వయంతో ముందుకు



తీసుకెళ్లడంపై సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో బి సి వై రాష్ట్ర కమిటీ సభ్యులు గుంజీ నరసింహులు, రణబోయిన నాగేశ్వరి శ్రీ, మేకల కార్తిక్, బెస్త పవన్ కుమార్, కిల్లో రాజన్, గన్నవరపు హిమబిందు, ఉలిపాయల లీలాకృష్ణ యాదవ్, షేక్ నజీర్ భాషాతో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంది వరుణ్, బండారు నాగేశ్వరరావు, ఉమ్మడి కర్నూలు జిల్లా నాయకులు, యువకులు పాల్గొన్నారు. రాష్ట్ర స్థాయి సమన్వయ కమిటీ పర్యటనకు, సమావేశ నిర్వహణకు సహకరించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలకు బి సి వై పార్టీ



కర్నూలు జిల్లా కమిటీ తరఫున ఎల్లార్తి అర్జున్ వాల్మీకి ధన్యవాదాలు తెలిపారు.

# నాలుగో రోజుకు చేరిన కాంట్రాక్ట్ వైద్య, ఆరోగ్య శాఖ ఉద్యోగులధర్నా

(మౌన పోరాట దీక్ష)

**చింతూరు అక్టోబర్ 9 ప్రజాజ్యోతి ప్రతినిధి రాజుపూసం** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంట్రాక్టు వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులు ఏ.పి జేఏసీ పిలుపు మేరకు ఐటీడీఏ ముందు చేస్తున్న నిరసనలో భాగంగా నాలుగో రోజున మౌన పోరాట దీక్ష చేపట్టారు. గత నెల రోజుల నుండి ప్రభుత్వం దృష్టికి తమ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లినప్పటికీ, పలుద పాలుగా చర్చలుకు పిలిచి, ఆ చర్చలు విఫ్లవం అయినందున, ముకుమ్మడిగా అత్యవసర సేవలు, విధులు బహిష్కరించి తమ యొక్క న్యాయమైన డిమాండ్లను మీడియా, పబ్లిక్ కి తెలియజేశారు .తమ మొదటి డిమాండ్ రెగ్యుల రైజేషన్, రెగ్యులర్ అయ్యేంత వరకు అప్పటివరకు 100% గ్రాస్ శాలరీ ఇవ్వాలని,. ఉద్యోగరీత్యా ఎవరైనా విధి నిర్వహణలో మరణిస్తే ఆ కుటుంబానికి 50 లక్షలు ఎక్స్‌గ్రేసియా అందించాలని అలాగే. ప్రస్తుతం ఉద్యమం శాంతియుతంగా నిరసన ద్వారా తెలియజేస్తూ ధర్నా చేస్తున్నామని.తమ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోతే, తాము నిర్వహించే ఎమర్జెన్సీ సర్వీసులను కూడా నిలిపివేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు. కరోనా లాంటి విపత్కర సమయంలో ఎంతోమంది ప్రాణాలు తెగించి తమ ప్రాణాలను ఫణంగా పెట్టి




సేవలు అందించామని .ఆ సమయంలో తోటి సిబ్బంది చాలామంది ప్రాణాలు త్యాగం చేశామని,తమ కుటుంబాలకు ఎటువంటి భరోసా, ఆర్థిక న్యాయం కానీ ఆ కుటుంబాలకు ప్రభుత్వం అందించలేదని పేర్కొన్నారు. కొన్ని సంఘాలు నిరసన కార్యక్రమానికి సంఘీభావం తెలిపాయన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైద్యడ ఆరోగ్య సిబ్బంది, తోటి పారామెడికల్ సిబ్బంది చింతూరు డివిజన్ ఎ హెచ్ , పి హెచ్ సి సిహెచ్ సి సిబ్బంది శ్రీనివాస్, రామకృష్ణ,ప్రవీణ్ కుమార్, జయ, లక్ష్మి, సీతయ్య గంగరాజు, పలీన, రాజమణి,తదితరులు పాల్గొన్నారు.

# మంచి కార్యకర్తను కోల్పోయాం.. ముంపు మండలాల ప్రజారోగ్యంపై ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు!

**సీపీఎం కార్యకర్త సోడె నాగేశ్వరరావుకు ఘన నివాళులు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలి**

**కోతులగుట్ట సీహెచ్‌సీ, కూటూరు--కూనవరం పీహెచ్‌సీల్లో సిబ్బంది కొరతపై సీపీఎం ఆందోళన**







**కూనవరం, అక్టోబర్ 9: ప్రజా జ్యోతి** పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ ప్రజా సమస్యలపై నిరంతరం స్పందించిన సీపీఎం కార్యకర్త సోడె నాగేశ్వరరావు మృతి పార్టీకి తీరని లోటని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరరావు అన్నారు. ఒకవైపు ప్రజల కోసం పనిచేసే కార్యకర్తలను కోల్పోవడం బాధాకరమని, మరోవైపు మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్యం అందించాల్సిన ప్రభుత్వమే వైద్య సిబ్బంది కొరతను పట్టించుకోకపోవడం ఆందోళనకరమని సీపీఎం నాయకులు పేర్కొన్నారు. పోలవరం జిల్లా ముంపు మండలాల్లో ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న వైద్యులు, వైద్య సిబ్బంది పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

**ఆసుపత్రుల్లో ఖాళీలతో ప్రజలకు వైద్య కష్టాలు**

కూనవరం మండలంలోని కోతులగుట్ట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ), కూటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ), కూనవరం పీహెచ్‌సీలను సీపీఎం నాయకుల బృందం సందర్శించి వైద్య సేవలు, సిబ్బంది కొరతపై వివరాలు సేకరించింది. కోతులగుట్ట సీహెచ్‌సీ సూపరింటెండెంట్ డాక్టర్ మహేష్‌తో మాట్లాడి ఆసుపత్రిలోని సమస్యలను తెలుసుకున్నారు. కోతులగుట్ట సీహెచ్‌సీలో గైనకాలజిస్ట్, పీడియాట్రిషియన్, ఫిజీషియన్, అనస్థీషియా వైద్యుడు, ఎన్ఆర్‌సీ, ఎన్‌సీడీ వైద్యులు, స్టాఫ్ నర్సులు, ఫార్మసీ సిబ్బంది, బ్లడ్ స్టోరేజ్ సెంటర్ సిబ్బంది తదితర పోస్టులు ఖాళీగా ఉన్నట్లు వైద్యాధికారి వివరించారని నాయకులు తెలిపారు. కీలక విభాగాల్లో సిబ్బంది లేకపోవడంతో ప్రజలకు పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందించడం కష్టంగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.కూటూరు పీహెచ్‌సీలో ఇద్దరు వైద్యాధికారులు ఉండాల్సి ఉండగా, ప్రస్తుతం ఒక్క వైద్యాధికారితోనే సేవలు కొనసాగుతున్నాయని తెలిపారు. వైద్యాధికారి డాక్టర్ సత్యనారాయణ ఆసుపత్రి సేవలతోపాటు పరిధిలోని గ్రామాల్లో వైద్య శిబిరాల నిర్వహణ బాధ్యతలు కూడా నిర్వర్తించాల్సి వస్తోందన్నారు. డేటా ఎంట్రీ ఆపరేటర్ తోపాటు నర్సింగ్, ల్యాబ్ టెక్నీషియన్, ఇతర సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉండటంతో విధుల్లో ఉన్న సిబ్బందిపై పని భారం పెరుగుతోందని పేర్కొన్నారు. కూనవరం పీహెచ్‌సీలో ఇద్దరు వైద్యాధికారులు ఉండగా, వారిలో ఒకరిని డిప్యూటేషన్‌పై మరో ప్రాంతానికి పంపించడంతో స్థానికంగా వైద్య సేవలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు.

**అత్యవసర పరిస్థితుల్లో భద్రాచలానికి పరుగులు**

ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రభుత్వ ఆసుపత్రుల్లో తగినంత మంది వైద్యులు, సిబ్బంది లేకపోవడంతో రోగులకు సకాలంలో వైద్యం అందడం లేదని సీపీఎం నాయకులు విమర్శించారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులను భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు. మారుమూల గ్రామాల ప్రజలు వైద్య సేవల కోసం ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న వైద్యులు, నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసీ సిబ్బంది, ఇతర ఉద్యోగుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రుల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించి, ఏజెన్సీ ప్రజలకు నాణ్యమైన వైద్యం అందేలా చర్యలు చేపట్టాలని కోరారు.ఓసోడె నాగేశ్వరరావుకు ఘన నివాళులుకూనవరం మండలం కొండాయిగూడెం గ్రామానికి చెందిన సీపీఎం కార్యకర్త సోడె నాగేశ్వరరావు మృతదేహాన్ని పార్టీ నాయకులు సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ ప్రజా సమస్యలపై స్పందించిన ఆయన సేవలను గుర్తుచేసుకున్నారు. ఆయన మరణంతో పార్టీ ఒక మంచి కార్యకర్తను కోల్పోయిందని పేర్కొంటూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమాల్లో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరరావు, పాయం సీతారామయ్య, మడకం నాగమణి, బాబు బొర్రయ్య, తాలూరి శ్రీనివాస్, పాయం సత్యనారాయణ, తెల్లం తమ్మయ్య, మడెం బాబురావు, ధర్ముల అమ్మాజీ, మాజీ ఎంపీటీసీలు జయసుధ తదితరులు పాల్గొన్నారు.

# సీనియారిటీ జాబితాల్లో పారదర్శకత పాటించాలి

**-డీఈఓకు యుటిఎఫ్ జిల్లా శాఖ వినతి.**



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 9 (ప్రజాజ్యోతి)** జిల్లాల పునర్విభజన నేపథ్యంలో ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితాల తయారీలో ఎలాంటి పొరపాట్లు, అక్రమాలు జరగకుండా అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని కడప జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ శంషుద్దీన్ కు ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) కడప జిల్లా శాఖ విజ్ఞప్తి చేసింది. శుక్రవారం సాయంత్రం కడపలోని జిల్లా విద్యాశాఖ అధికారి వారి కార్యాలయంలో డీఈవో షేక్ శంషుద్దీన్ ను కలిసి యుటిఎఫ్ జిల్లా శాఖ పక్షాన వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబులు మాట్లాడుతూ కొత్త జిల్లాల విభజనతో ఉపాధ్యాయుల సర్వీస్ వివరాలు, క్యాడర్ సర్దుబాటు ప్రక్రియ అత్యంత కీలకమైనదని పేర్కొన్నారు. క్షేత్రస్థాయి నుంచి రూపొందించే సీనియారిటీ జాబితా ఆధారంగానే బదిలీలు, పదోన్నతులు ఆధారపడి ఉంటాయని, కాబట్టి ఏ ఒక్క ఉపాధ్యాయుడికీ అన్యాయం జరగకుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.సీనియారిటీ జాబితాలను రూపొందించే సమయంలో సర్వీస్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించాలని, ప్రాథమిక జాబితాను విడుదల చేసిన తర్వాత అభ్యంతరాల స్వీకరణకు ఉపాధ్యాయులకు తగినంత సమయం కేటాయించాలని,వచ్చిన అభ్యంతరాలను నిబంధనల ప్రకారం పరిష్కరించిన తర్వాతే తుది జాబితాను పారదర్శకంగా వెల్లడించాలని, ఎటువంటి సాంకేతిక, మానవ తప్పిదాలకు తావులేకుండా పక్కాగా వివరాలు నమోదు చేయాలని వారు కోరారు. ?యుటిఎఫ్ జిల్లా శాఖ వినతిపై స్పందించిన డీఈవో షేక్ శంషుద్దీన్ మాట్లాడుతూ నిబంధనలకు లోబడి సీనియారిటీ జాబితాలను పకడ్బందీగా రూపొందిస్తామని, సీనియారిటీపై ఉపాధ్యాయుల నుండి వచ్చే అభ్యంతరాలను పరిశీలించి పరిష్కరిస్తామని, ఉపాధ్యాయులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శులు ఎస్.ఎజాస్ అహ్మద్, జి.గోపీనాథ్, వీరనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సంజామల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి




**బనగానపల్లె :అక్టోబర్=09 ప్రజాజ్యోతి** సంజామల మండల కేంద్రం మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద సంజామల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలంటూ పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి నిరసన కార్యక్రమం చేపట్టిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వైఎస్సార్సీపీ పార్టీ చేపట్టిన నిరసన కార్యక్రమానికి పెద్ద ఎత్తున సంఘీభావం ప్రకటించిన ప్రజా సంఘాలు రైతులు... పాల్గొన్న రాష్ట్ర వైఎస్ఆర్సిపి పార్టీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ చల్లా విగ్నేశ్వర్ రెడ్డి , జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఎర్రబోతుల పాపి రెడ్డి వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి గుండం సూర్య ప్రకాశ్ రెడ్డి వైఎస్సార్సీపీ మండల నాయకులు, కార్యకర్తలు సంజామల మండలాన్ని కరువు పీడిత మండలంగా ప్రకటిస్తు ఉచిత పంట భీమా, నష్ట పరిహారాన్ని అందించాలని డిమాండ్ చేసిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సాధారణ వర్షపాతం కన్నా 53.4 శాతం తక్కువ నమోదు.... 75 శాతం పంట నష్టం జరిగినట్లు అధికారులు నివేదిక అందించిన కూడా కరువు మండలంగా ప్రకటించకపోవడం చేతకాని కూటమి ప్రభుత్వం....కరువు మండలంగా ప్రకటించాలి అని నేను ధర్నా కార్యక్రమం చేస్తాను అని చెబితే.... సోషల్ మీడియా లో నీవు రాష్ట్ర విపత్తు అధికారి ప్రకార్ జైన్ కు లేఖ రాశాను అంటూ హడావిడి.... నీవు చిన్న విషయానికి నీ సోషల్ మీడియా,నీ ఎల్లో మీడియా ద్వారా పబ్లిసిటీ చేసుకొంటావే.... మరి నీవు అక్టోబర్ 2 వ తేదీన లేఖ రాస్తే నీవు సోషల్ మీడియాలో 7 వ తేదీన వాట్సాప్ గ్రూప్ లలో పెడతావు.... ఎవరిని నమ్మించాలని మంత్రి ఈ జిమ్మిక్కులు..నీ జిమ్మిక్కులను ప్రజలు,రైతులు,మరి ముఖ్యంగా నీ కార్యకర్తలే తెలుసుకొన్నారు. వారం రోజుకు కూటమి ప్రభుత్వానికి సమయం ఇస్తున్నా.... అంతవరకు కరువు మండలంగా ప్రకటించక పోతే.. సంజామల మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద వైఎస్సార్సీపీ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున దీక్షలు చేపడతాం. ప్రభుత్వం పై వత్తిడి తీసుకు పోవాల్సింది పోయి....... మంత్రిగా ఉండి నీవు చేయాల్సిన పనిని... ప్రతి పక్షంలో ఉండి నేను చేస్తున్న.... కూటమి ప్రభుత్వానికి రైతుల పై ప్రేమ ఇదేనా

# పోరుమామిళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మూలనపడ్డ సౌకర్యాలు

**ఏళ్లు గడుస్తున్నా తెరచుకోని మహిళా వసతి గదులు... లేని ఎన్‌సీసీ!**

**ప్రిన్సిపాల్ డాక్టర్ డేవిడ్ రాజు ఆవేదన; అధికారుల స్పందన కోరుతున్న విద్యార్థులు**




**కడప జిల్లా పోరుమామిళ్ల అక్టోబర్ 09 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** పోరుమామిళ్ల డిగ్రీ కాలేజ్"తరగతి గది నాలుగు గోడల మధ్య పాఠాలు నేర్పితే సరిపోదు... విద్యార్థికి భవిష్యత్తుపై భరోసానిచ్చే వసతులు కూడా ఉండాలి!" కానీ, కడప జిల్లా పోరుమామిళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. ఒకవైపు కళాశాలలో బోధనా సిబ్బంది (అధ్యాపకుల) సంఖ్య పెరుగుతున్నప్పటికీ, మౌలిక సదుపాయాల కొరత కారణంగా చేరే విద్యార్థుల సంఖ్య క్రమంగా తగ్గుతుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ప్రభుత్వాలు కోట్లు వెచ్చించి కడుతున్న భవనాలు నిరుపయోగంగా మారుతుంటే, విద్యార్థుల క్రమశిక్షణకు మారేదైన ఎన్‌సీసీ సౌకర్యం లేక గ్రామీణ యువత అవకాశాలను కోల్పోతోంది. కళాశాలలో నెలకొన్న ఈ తీవ్రమైన లోపాలపై ప్రిన్సిపాల్ డాక్టర్ డేవిడ్ రాజు మీడియా ముఖంగా స్పందించారు.

**నిర్మించారు... మరి వినియోగం ఏది?**

దూర ప్రాంతాల నుంచి వచ్చే గ్రామీణ ప్రాంత విద్యార్థినుల చదువుకు ఆసరాగా నిలవాల్సిన మహిళా వసతి గదులు నేడు ప్రయోజనం లేకుండా మూలనపడ్డాయి. ప్రభుత్వ నిధులతో నిర్మాణాలు పూర్తి చేసినప్పటికీ, అధికారుల నిర్లక్ష్యం వల్ల ఇవి వినియోగంలోకి రాలేదు. విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లు, కనీస భద్రతా ప్రమాణాలు కల్పించకపోవడంతో విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిర్మించిన భవనాలను వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

**'ఎన్‌సీసీ' లేక వెనుకబడుతున్న గ్రామీణ యువత**

ఉన్నత చదువులతో పాటు క్రమశిక్షణ, దేశభక్తి, నాయకత్వ లక్షణాలు పెంపొందించే నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్‌సీసీ) విభాగం ఇక్కడ అందుబాటులో లేదు. పట్టణ ప్రాంత విద్యార్థులతో సమానంగా పోటీపడాలని ఆశిస్తున్న గ్రామీణ విద్యార్థులకు ఇది పెద్ద లోటుగా మారింది. అధికారులు స్పందించి ఎన్‌సీసీ విభాగాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**భద్రత లేని మైదానం...**

కళాశాల ప్రాంగణానికి, క్రీడా మైదానానికి ప్రహరీ గోడ (కాంపౌండ్ వాల్) లేకపోవడంతో కళాశాల ఆస్తుల రక్షణతో పాటు విద్యార్థుల భద్రత ప్రశ్నార్థకంగా మారింది. మైదానాన్ని సరిగ్గా నిర్వహించాలన్నా, విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో క్రీడలు అభ్యసించాలన్నా కాంపౌండ్ వాల్ నిర్మాణం తక్షణ అవసరమని ప్రిన్సిపాల్ స్పష్టం చేశారు.

**అధికారులు స్పందించాల్సిందే!**

"విద్యార్థుల భవిష్యత్తే దేశ భవిష్యత్తు. నిర్మించిన భవనాలు పూర్తిస్థాయిలో వినియోగంలోకి వచ్చి, కొత్త అవకాశాలు అందడమే మా లక్ష్యం" అని ప్రిన్సిపాల్ డాక్టర్ డేవిడ్ రాజు పేర్కొన్నారు.జిల్లా ఉన్నత విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి, కళాశాలను సందర్శించి కాంపౌండ్ వాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, వసతులను అందుబాటులోకి తెచ్చి పోరుమామిళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

## ముఖ్య కార్యకర్తలతో, నాయకులతో సమావేశం నిర్వహించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల: అక్టోబర్ =09 ప్రజాజ్యోతి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ఈరోజు నంద్యాలలోని తన క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి ఫరూక్ నియోజకవర్గంలోని తాజా రాజకీయ పరిస్థితులు, అభివృద్ధి పనులు మరియు ప్రజల సమస్యలపై కార్యకర్తలతో సుదీర్ఘంగా చర్చించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరి కీ అందేలా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో చొరవ తీసుకోవాలని మంత్రి ఫరూక్ సూచించారు. నంద్యాల నియోజకవర్గంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిని కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు. పనుల్లో జాప్యం లేకుండా చూడాలని అధికారులతో సమన్వయం చేసుకోవాలని దిశానిర్దేశం చేశారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు ప్రభుత్వం అండగా ఉంటుందని, వారి సమస్యలను పరిష్కరించడంలో తాను ఎల్లప్పుడూ ముందుంటానని మంత్రి ఫరూక్ భరోసా ఇచ్చారు. రాబోయే రోజుల్లో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా మరింత ఉత్సాహంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి కీలక నాయకులు, వివిధ విభాగాల ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



## మంత్రి ఎన్ఎండీ ఫరూక్ ను కలిసిన హోలీ క్రాస్ గర్ల్స్ హైస్కూల్ హెడ్ మిస్ట్రెస్ మంజీరా వుడ్‌లి

**పాఠశాల సమస్యలపై మంత్రి ఫరూక్ కి వినతిపత్రం అందజేత**

**వెంటనే డీఈఓతో ఫోన్‌లో మాట్లాడి పరిష్కారానికి ఆదేశించిన మంత్రి ఫరూక్**

**సమస్యపై తక్షణమే స్పందించినందుకు మంత్రి ఫరూక్ కి ఘన సన్మానం**



**నంద్యాల :అక్టోబర్ =09: ప్రజాజ్యోతి** నంద్యాలలోని హోలీ క్రాస్ గర్ల్స్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు (హెడ్ మిస్ట్రెస్) శ్రీమతి మంజీరా వుడ్, స్థానిక మంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పాఠశాలకు సంబంధించిన పలు సమస్యలను మంత్రి ఫరూక్ దృష్టికి తీసుకెళ్తూ వినతిపత్రం అందజేశారు. పాఠశాల సమస్యలను శ్రద్ధగా విన్న మంత్రి ఫరూక్ వెంటనే సానుకూలంగా స్పందించారు. అక్కడికక్కడే జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ)తో ఫోన్‌లో మాట్లాడి, పాఠశాల సమస్యలను తక్షణమే పరిశీలించి పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. తమ వినతిపై సత్వరమే స్పందించి సమస్య పరిష్కారానికి చొరవ చూపిన మంత్రి ఎన్ఎండీ ఫరూక్ కు హెడ్ మిస్ట్రెస్ మంజీరా వుడ్ మరియు వారి టీం సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం మంత్రి ఫరూక్ ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృపాకర్ పాల్గొన్నారు

## వైద్య ఆరోగ్యశాఖ కాంట్రాక్ట్ ఉద్యోగుల నిరసనకు సంఘీభావం తెలిపిన బి ఆర్ అంబేద్కర్ దళిత కుటుంబ సంక్షేమసంఘం



**చింతూరు అక్టోబర్ 9 ప్రజాజ్యోతి ప్రతినిధి రాజుపూసం** చింతూరు ఐటీడీఏ ముందు వైద్య ఆరోగ్యశాఖ కాంట్రాక్టు ఉద్యోగులు గత నాలుగు రోజులుగా చేస్తున్న నిరసన దీక్షలకు బిఆర్ అంబేద్కర్ దళిత సంక్షేమ సంఘం మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ కరోనా సమయంలో చేసిన సేవలను ప్రశంసించారు. తమ సంఘం మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పూర్తి సంఘీభావం, అండగా ఉంటామని తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. ఈ నిరసన దీక్షలో పాల్గొన్న ఉద్యోగులకు స్నాక్స్( బిస్కెట్స్ ) వాటర్ బాటిల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు మెల్లం నాగేంద్ర, ప్రధాన కార్యదర్శి ఇంటి సుదర్శన్ కుమార్, సభ్యులు పట్రా జీవరత్నం, కట్టా శ్రీనివాసరావు, గంట్ల కిరణ్, గంగరాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్యాపిలిలో సురక్షిత మాతృత్వ శిబిరం



**(ప్రజాజ్యోతి న్యూస్) ప్యాపిలి అక్టోబర్ 9** ప్యాపిలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వ వైద్యాధికారి రాహుల్ ఆధ్వర్యంలో 72 మంది గర్భిణులకు పరీక్షలు నిర్వహించారు. ప్రమాద లక్షణాలు ఉన్నవారిని గుర్తించి చికిత్స అందించి, ఉన్నత ఆసుపత్రికి రిఫర్ చేశారు. డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ రాఘవేంద్ర గౌడ్ గర్భిణులకు టీకాలు, పౌష్టికాహారం, బర్త్ ప్లాన్ పై అవగాహన కల్పించారు. అనంతరం దాతల సహకారంతో భోజనాలు ఏర్పాటు చేయగా, కార్యక్రమంలో సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## దుర్గా మండపాలకు ఉచిత విద్యుత్

**గ్రామీణ ప్రాంతాల్లో 3, పట్టణాల్లో 5 కిలోవాట్ల వరకు వర్తింపు**



**బాపట్ల అక్టోబర్ 9 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** విజయదశమి సందర్భంగా ఈ నెల 11 నుంచి 20వ తేదీ వరకు దుర్గా మండపాలకు ఉచిత విద్యుత్ సరఫరా చేయనున్నట్లు ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పి.పుల్లారెడ్డి తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో 3 కిలోవాట్లు, పట్టణ ప్రాంతాల్లో 5 కిలోవాట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తామన్నారు. ఇందుకు మండపాల నిర్వాహకులు నిర్ణీత నమూనాలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మండపాల వద్ద విద్యుత్ ప్రమాదాలు జరగకుండా భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. విద్యుత్ స్తంభాలు, తీగలకు దూరంగా మండపాలు ఏర్పాటు చేయాలని, నాణ్యమైన వైర్లు, స్విచ్‌లు వినియోగించాలని సూచించారు. విద్యుత్ తీగలు తెగిపడినా, వేలాడుతున్నా తాకకుండా వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని, అవసరమైతే 1912 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేయాలని సీఎండీ విజ్ఞప్తి చేశారు.

# విదేశీయుల వసతి వివరాలు 24 గంటల లోపు ఆన్లైన్లో నమోదు చెయ్యాలి మరియు ఆఫీసు కు పంపించాలి

**నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు**

**జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ ఐపిఎస్**

**నంద్యాల:అక్టోబర్=09 ప్రజాజ్యోతి** నంద్యాల జిల్లా పరిధిలో విద్య, వైద్యం, పర్యాటకం, వ్యాపారం లేదా ఇతర అవసరాల నిమిత్తం వచ్చే విదేశీయులకు ఆశ్రయం కల్పించే హోటళు ,,హాస్టళ్లు, గెస్ట్‌హౌస్‌లు,అద్దె ఇంటి యజమానులు, ఆసుపత్రులు ,ఆస్తుల యజమానులు, విద్యాసంస్థలు తదితరులు తమ వద్దకు వచ్చే విదేశీయుల వివరాలను తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో 24 గంటల్లోపు వారి వివరాలను నమోదు చేయాలని జిల్లా ఎస్.పి. శ్రీ సునీల్ షోరాణ్ ఐపిఎస్ అక్టోబర్ 10 న ఒక ప్రకటనలో తెలిపారు.విదేశీయుల రాకపోకల వివరాలను సంబంధిత ఎఫ్.ఆర్.ఆర్.ఓ. ఎఫ్.ఆర్.ఓ. ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. నంద్యాల జిల్లాలోని ఎఫ్.ఆర్.ఓ. కార్యాలయం పరిధిలో విదేశీయుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు వెబ్‌సైట్ ద్వారా ఫారం–సి సమర్పించవచ్చని తెలిపారు. కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ జారీ చేసిన నిబంధనల ప్రకారం, విదేశీయులకు వసతి కల్పించే హోటళ్లు, లాడ్జీలు, గెస్ట్ హౌసులు, హాస్టళ్లు, గృహ యజమానులు, విద్యాసంస్థలు తదితరులు సంబంధిత వివరాలను నమోదు చేయాల్సి ఉంటుంది. విదేశీయులు తమ వద్దకు వచ్చిన తేదీ, పాస్‌పోర్ట్, వీసా తదితర వివరాలను సంబంధిత ఫారంలో ( నమోదు చేసి సమర్పించాలి. అంతేకాకుండా విదేశీయులు అనగా నేపాల్ భూటాన్ పౌరులు కూడా మరియు ఒసీఐకార్డు కలిగిన (భారతీయులు) వారు కూడా తప్పనిసరిగా బ్యూరో ఆఫ్ ఇమ్మిగ్రేషన్ పోర్టల్ లోని పోర్టల్ ద్వారా వారు వచ్చిన/బస చేసిన/నిష్క్రమణ పూర్తి వివరాలు/ పోర్ కు తెలపవలెను. విదేశీయుల వివరాలను నమోదు చేయడంలో నిర్లక్ష్యం వహించినట్లయితే సంబంధిత వ్యక్తులు/సంస్థలపై నిబంధనల ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయడము తో పాటు జరిమానా 50,000 నుండి 1,00,000 రూపాయలు వరకు, జైలు శిక్ష రెండు సంవత్సరముల నుండి అయిదు సంవత్సరముల వరకు లేదా రెండు విధించే అవకాశము ఉందని తెలిపారు. విదేశాలలో స్థిరపడిన (ఒసీఐ కార్డు కలిగిన భారతీయులు ) దేశములో నిర్వహించే ఎటువంటి ఎన్నికలలో పోటీచేయరాదని మరియు ఓటు



వేయరాదని వ్యవసాయ భూములు కొనుగోలు చేయరాదని, విదేశీయుల వివరాల నమోదుపై అప్రమత్తంగా ఉండాలని నంద్యాల జిల్లా ఎస్.పి. గారు సూచించారు.

# మీసేవ, ఏపీ సేవ పోర్టల్లలో నిలిపివేసిన సేవలను వెంటనే పునరుద్ధరించాలి

## మంత్రి ఎన్ఎండి ఫరూక్‌కు 'మీసేవ నిర్వాహకుల సమైక్య సంక్షేమ సంఘం' వినతి

**నంద్యాల,: అక్టోబర్ =09:ప్రజాజ్యోతి** మీసేవ, ఏపీ సేవ పోర్టల్ల లో నిలిపివేసిన ప్రజా సేవలను తక్షణమే పునరుద్ధరించాలని కోరుతూ 'మీసేవ నిర్వాహకుల సమైక్య సంక్షేమ సంఘం' ప్రతి నిధులు నంద్యాలలోని మంత్రిగారి క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు, నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ మీసేవ, ఏపీ సేవ పోర్టల్లలో కులం, ఆదాయ ధ్రువీకరణ పత్రాల రీ–ఇష్యూ, పట్టాదార్ పాస్‌బుక్ రీప్రింట్, వాటర్ టాక్స్ చెల్లింపులు మరియు సీడీఎంఏ పరిధిలోని జనన, మరణ ధ్రువీకరణ పత్రాల సేవలను నిలిపివేయడం వల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో సరైన సాంకేతిక పరిజ్ఞానం, స్మార్ట్‌ఫోన్లు లేని ప్రజలు అపరిచిత ఆన్‌లైన్ లింకుల బారినపడి సైబర్ మోసాలకు గురవుతున్నారని తెలిపారు.




మరోవైపు రీ–ఇష్యూ సేవలు నిలిచిపోవడంతో ప్రధాన ఆదాయం కోల్పోయి, మీసేవ కేంద్రాలనే నమ్ముకున్న వేలాది నిర్వాహకుల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల భద్రతతో పాటు నిర్వాహకుల ఉపాధిని పరిగణనలోకి తీసుకుని, "మన మిత్ర"తో సమానంగా మీసేవ, ఏపీ సేవ పోర్టల్లలోనూ నిలిపివేసిన అన్ని సేవలను వెంటనే పునరుద్ధరించేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని మంత్రి ఫరూక్ ని కోరారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ సానుకూల అందిస్తూ మీసేవ కేంద్రాల ద్వారా సామాన్య ప్రజలకు అందుతున్న సేవల ప్రాధాన్యతను, అలాగే నిర్వాహకుల ఉపాధి సమస్యను తాను అర్థం చేసుకున్నానని తెలిపారు. ప్రజలకు సైబర్ మోసాల బారిన పడకుండా రక్షణ కల్పించడంతో పాటు, వేలాది మీసేవ కుటుంబాల జీవనోపాధిని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ అంశాన్ని తక్షణమే గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , మంత్రి నారా లోకేష్ గార్ల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో మీసేవ నిర్వాహకుల సమైక్య సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సన భాషా, జిల్లా కోఆర్డినేటర్ గద్దం అమర్నాథ్, ప్రతినిధులు గోస్పాడు మనోహర్, భారత్ మునాఫ్, పొన్నాపురం కాలనీ మహబూబ్, రాజు, హకీం, బాబు, సుధాకర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల అక్టోబర్ 31న ఏఐటీయూసీ వ్యవస్థాపక దినోత్సవం జయప్రదం చేయండి!

**ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి. సుంకయ్య కార్మికులకు పిలుపు.**

**నంద్యాల:అక్టోబర్=09 ప్రజాజ్యోతి** శుక్రవారం స్థానిక కార్మిక భవన్ నందు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పత్రిక సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సుంకయ్య ఏఐటీయూసీ నంద్యాల పట్టణ అధ్యక్ష కార్యదర్శులు డి. శ్రీనివాసులు, ఏ. ధనుంజయ ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి భూమన శ్రీనివాసులు,మెడికల్ కాంటాక్ట్ రంగం జిల్లా నాయకురాలు సుశీలమ్మ, పబ్లిక్ టాయిలెట్ వర్కర్స్ యూనియన్ నాయకు రాలు ఈశ్వరమ్మ, లక్ష్మీదేవి,జేమ్స్,లక్ష్మీదేవి ఆటో యూనియన్ నాయకులు ఆనంద్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుంకయ్య మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31న ముంబై మహానగరం నందు లాలా లజపతిరాయ్ అధ్యక్షతన బాలగంగాధర్ తిలక్ పండిట్ నెహ్రూ అనేకమంది స్వతంత్ర సమరయోధులు ఏఐటీయూసీ ని ఏర్పాటు చేసి స్వాతంత్ర పోరాటంలో అగ్రభాగాన నిలిచి పోరాటం చేసిన చరిత్ర కలిగిన ఏకైక కార్మిక సంఘం భారత దేశంలో ఏఐటియుసి మాత్రమేనని అన్నారు. స్వాతంత్ర పోరాటంలో పాల్గొనడమే కాక స్వాతంత్రం కన్న పూర్వం అలాగే స్వాతంత్రం వచ్చిన తర్వాత అలుపు ఎరగని పోరాటాలు చేసి 44 కార్మిక సంక్షేమ చట్టాలను సాధించింది. ఎన్నో సార్వత్రిక సమ్మెలు ఈ భారత దేశంలో ఉన్న కార్మిక సంఘాలను ఐక్యం చేసి పాలకుల అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల పైన ఎన్నో పోరాటాలు ఎన్నో విజయాలు ఆటుపోట్లు ఎదుర్కొని కార్మిక పక్షపాతిగా కార్పొరేట్ల శ్రమ దోపిడి పై ఎప్పటికప్పుడు పోరాటాలు నడిపి కార్మికులకు అండగా నిలిచింది ఏఐటియుసి. నేడు పరిపాలిస్తున్న బిజెపి ఎన్డీఏ ప్రభుత్వం పోరాడి సాధించుకున్న 44 కార్మిక సంక్షేమ చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా తీసుకొని వచ్చి కార్మిక హక్కుల హరిస్తున్నటువంటి సందర్భంలో కార్మిక సంఘాలను ఏకం చేసి పోరాటాలు నడుపుతున్న సంఘం ఏఐటీయూసీ అని అన్నారు.కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ వలన రోజుకు 12 గంటల పని విధానం తీసుకొస్తున్న పాలకులకు వ్యతిరేకంగా, సమ్మె చేసే హక్కు,వేతనం అడిగే హక్కు,యూనియన్ పెట్టుకునే హక్కు లేకుండా చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఈనెల అక్టోబర్ 31న ఏఐటియుసి 107 వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పోరాట దినంగా హక్కుల దినంగా పండగ వాతావరణం లో కార్మిక అడ్డాలోనా మండల నియోజకవర్గ జిల్లా కేంద్రంలో ఏఐటీయూసీ జండాలు ఆవిష్కరణ చేసి ఎర్రజెండాలు చేతబట్టి ప్రదర్శనలు,సభలు,సమావేశాలు జరపడం ద్వారా కార్మికుల ఐక్యత పోరాట ఘట్టాలను పాలకులకు వ్యతిరేకంగా హెచ్చరిక చేసే విధంగా కార్మిక బలాన్ని నిరూపించాలని




Forwarded




ఏఐటియుసి అనుబంధ రంగాల నాయకులు కార్మికులు నంద్యాల జిల్లాలో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# బావిపల్లె సచివాలయం జారీ చేసిన డెత్ సర్టిఫికెట్‌పై అనుమానాలు!

**సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలి: సీపీఐ డిమాండ్**

**ప్రజా జ్యోతి న్యూస్ ప్యాపిలి అక్టోబర్ 9** ప్యాపిలి మండల పరిధిలోని బావిపల్లె గ్రామ సచివాలయం ద్వారా జారీ చేయబడిన డెత్ సర్టిఫికెట్‌పై వ్యక్తమవుతున్న అనుమానాలను అధికారులు తీవ్రంగా పరిగణించి, గారు సమగ్ర విచారణ చేపట్టాలని సీపీఐ ప్యాపిలి మండల కార్యదర్శి జె. మహేష్ డిమాండ్ చేశారు.సదరు డెత్ సర్టిఫికెట్ జారీకి సంబంధించిన వివరాలు, దరఖాస్తు ప్రక్రియ, సమర్పించిన ఆధారాలు, సంబంధిత రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆయన కోరారు. సర్టిఫికెట్ జారీ నిబంధనల ప్రకారం జరిగిందా? సంబంధిత రికార్డుల్లో ఏమైనా వ్యత్యాసాలు ఉన్నాయా? అనే అంశాలను అధికారులు నిష్పక్షపాతంగా విచారించి వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలని పేర్కొన్నారు.ఈ వ్యవహారంలో సంబంధిత అధికారుల పాత్ర ఏమైనా ఉందా అనే కోణంలోనూ విచారణ జరపాలని మహేష్ కోరారు. విచారణలో నిబంధనల ఉల్లంఘన లేదా అక్రమాలు జరిగినట్లు తేలితే, అందుకు బాధ్యులైన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ కార్యాలయాల ద్వారా జారీ అయ్యే జనన, మరణ ధ్రువీకరణ పత్రాల విషయంలో పారదర్శకత, జవాబుదారీతనం అత్యంత అవసరమని



ఆయన అన్నారు. ఇలాంటి వ్యవహారాలపై సరైన విచారణ జరగకపోతే ప్రజలకు ప్రభుత్వ వ్యవస్థపై నమ్మకం దెబ్బతినే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.అందువల్ల, బావిపల్లె గ్రామ సచివాలయం జారీ చేసిన సదరు డెత్ సర్టిఫికెట్‌పై ఉన్న అనుమానాలను నివృత్తి చేసేలా సంబంధిత ఉన్నతాధికారులు తక్షణమే విచారణకు ఆదేశించి, వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని సీపీఐ డిమాండ్ చేస్తోన్నాము.

# దుర్గాడ శివాలయంలో లివైభవంగా మాస శివరాత్రి పూజలు: 50 ఏళ్ల ప్రతిష్ఠోత్సవాల వేళ 108 రోజుల భజనలు



**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామంలో వేంచేసియున్న ప్రసిద్ధ ఉమా రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో భాద్రపద మాస శివరాత్రి, శుక్రవారం పురస్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ ఆలయ ప్రతిష్ఠ జరిగి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభసందర్భాన్ని పురస్కరించుకుని, స్వర్ణోత్సవ బ్రహ్మోత్సవాల సన్నాహకంగా ఆలయంలో 108 రోజుల పాటు సాగే సుదీర్ఘ భజన కార్యక్రమం ప్రస్తుతం ఘనంగా కొనసాగుతున్న విషయం తెలిసిందే.ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ అర్చకులు చెరుకూరి వీరబాబు, దత్తు సోదరుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా పూజలు జరిగాయి. స్వామి వారికి మహాగణపతి పూజ, మహన్యాస పారాయణపూర్వక ఏకాదశ ద్రవ్య మహా రుద్రాభిషేకం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం రామలింగేశ్వర స్వామికి బిల్వదళార్చన, అమ్మవారికి లలితా సహస్రనామాలతో కుంకుమార్చనలు చేశారు. వేద మంత్రోచ్ఛారణల నడుమ స్వామి, అమ్మవార్లకు సప్త హారతులు, నీరాజన మంత్రపుష్పాలను సమర్పించారు.ఈ సందర్భంగా ఆలయ సేవా కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. ఆలయ 50 వసంతాల వేడుకల్లో భాగంగా జరుగుతున్న భజన కార్యక్రమాలకు భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తోందని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం ప్రతి నెల వచ్చే మాస శివరాత్రి పర్వదినాన స్వామి వారికి ప్రత్యేక అలంకరణలు, విశేష పూజలు ఘనంగా నిర్వహిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ పూజా కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# గొల్లప్రోలు శివాలయంలో ఘనంగా 13వ రోజు అన్నదానం



**గొల్లప్రోలు(ప్రజా జ్యోతి)**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే, జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ తన సొంత నిధులతో పితృ పక్షాల పుణ్యదినాలను పురస్కరించుకుని పిఠాపురం నియోజకవర్గంలోని 13 ఆలయాల్లో 14 రోజులపాటు నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ పవిత్ర కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం గొల్లప్రోలు శివాలయంలో 13వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు హాజరై పితృదేవతలను దర్శించుకున్నారు. అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు. పితృదేవతల పేరిట నిర్వహిస్తున్న ఈ అన్నదాన కార్యక్రమం భక్తుల ప్రశంసలు అందుకుంటోంది.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గొల్లప్రోలు పట్టణ అధ్యక్షుడు మామిడాల సూరిబాబు, జనసేన నాయకులు బస రాజా, బస చిట్టిబాబు, బలిరెడ్డి గంగ బాబు, ఆలయ కమిటీ చైర్మన్ గొల్లపల్లి పెద్దబాబి, రైస్ మిల్ అసోసియేషన్‌కు చెందిన గొల్లపల్లి చిన్నబాబి తదితరులు పాల్గొన్నారు.పితృపక్షాల సందర్భంగా 14 రోజులపాటు 13 ఆలయాల్లో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాలు భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని పంచుతున్నాయని, ఈ సేవా కార్యక్రమాలు విజయవంతంగా ముగింపు దశకు చేరుకున్నాయని జనసేన నాయకులు తెలిపారు.

# గీతం స్కూల్‌లో ఘనంగా 'హెల్తీ బైట్స్, హ్యాపీ లైఫ్' ఆహార పోటీలు





**పిఠాపురం(ప్రజా జ్యోతి)** పిఠాపురం నియోజకవర్గ పరిధిలోని కొత్త కందరాడ గ్రామంలో గల గీతం స్కూల్‌లో విద్యార్థులకు ఆరోగ్యకరమైన ఆహారపు ప్రాముఖ్యతను తెలియజేసేందుకు ఆరోగ్యకరమైన ఆహారం, ఆనందకరమైన జీవితం పేరుతో ఆరోగ్యకరమైన ఆహార పోటీలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా విద్యార్థులు జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని, ఆరోగ్యమే మహాభాగ్యమని చాటిచెప్పారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ ఇళ్ల నుండి తయారు చేసుకుని వచ్చిన రకరకాల చిరుధాన్యాలు , పండ్లు, కూరగాయలు, మొలకలు, డ్రై ఫ్రూట్స్‌తో కూడిన రుచికరమైన, పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను ప్రదర్శించారు. విద్యార్థులు సిద్ధం చేసిన వంటకాలు, వాటి పోషక విలువల వివరణ అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ బండి శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు బండి జ్యోతి మాట్లాడుతూ.. నేటి తరం పిల్లలు ఎక్కువగా ఫాస్ట్ ఫుడ్, జంక్ ఫుడ్ సంస్కృతికి అలవాటు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పోటీల ద్వారా పిల్లలకు ఇంటి భోజనం విలువ, ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లపై అవగాహన పెరుగుతుందని పేర్కొన్నారు. శారీరక, మానసిక ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంతో అవసరమని వారు తెలిపారు.అనంతరం పోటీలలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు పాఠశాల యాజమాన్యం బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బొర్రా గృహాలు ఆవరణలో నిరుపేద గిరిజన చిరు వ్యాపారు లు నిర్వహించు ఫార్మా నెట్ దుకాణాలను పర్యాటకశాఖ అధికారులు అన్యాయంగా తొలగింపు పై గ్రీవెన్స్ కార్యక్రమంలో అరుకు ఇంచార్జ్ దొరకు స్థానిక గిరిజన నాయకులు ఫిర్యాదు.

యధావిధిగా కొనసాగించకపోతే అధికారుల తీరుపై ధర్నా.



**అనంతగిరి మండలం. అక్టోబర్ 9. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా.అనంతగిరి మండలం బొర్రా పంచాయితీ. బొర్రా గృహాలు ఆవరణలో స్థానిక గిరిజన చిరు వ్యాపారులు ఎన్నో సంవత్సరాలుగా ఫార్మా నెట్ దుకాణాలను ఏర్పాటు చేసుకొని సుమారు 115.మంది గిరిజన చిరు వ్యాపారాలు వ్యాపారాలుచేసుకుంటూ రోజువారి వచ్చే ఆదాయంతో జీవనం సాగిస్తున్నారు. అయితే బోర్ర గృహాలు ప్రాంత స్థలమంతా పర్యాటకశాఖ సంబంధించిందని తక్షణమే స్థలాలు ఖాళీ చేసి దుకాణాలు తొలగించాలని అప్పుడుకప్పుడే ఆదేశాలు జారీ చేస్తూ కొన్ని దుకాణాలను దౌర్జన్యంగా పర్యాటక శాఖ అధికారులు తొలగించడాన్ని నిరసిస్తూ స్థానిక గిరిజన నాయకులు రాంబాబు. రవి. తదితరులు శుక్రవారం నాడు అరకు వ్యాలీలో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో అరకు ఇంచార్జ్ దొరనుకలిసి అధికారులు తీరుపై ఫిర్యాదు చేశారు. పర్యాటక శాఖ అధికారులు ఇటువంటి ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తక్షణమే నిలిపివేయాలని లేనిపక్షంలో బొర్రా గృహాలు వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టవలసి వస్తుందని నిరసన కార్యక్రమానికి పర్యాటక సాకే బాధ్యత వహించవలసి వస్తుందని నాయకుడు లాయర్ రాంబాబు హెచ్చరించారు.

## సైబర్ భద్రతలో విద్యార్థుల ప్రతిభ

**బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలలో ఐదు రోజుల వర్క్‌షాప్.24 గంటల హ్యాకథాన్**




**బాపట్ల (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** సైబర్ నేరాలను గుర్తించడం, డిజిటల్ ఆధారాలను విశ్లేషించడంలో విద్యార్థులకు ఆచరణాత్మక నైపుణ్యాలు పెంపొందించడమే లక్ష్యంగా బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన ఐదు రోజుల వర్క్‌షాప్, 24 గంటల హ్యాకథాన్ శుక్రవారం ముగిశాయి. కళాశాలలోని కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ (సైబర్ సెక్యూరిటీ), (డేటా సైన్స్) విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు.ఎథికల్ హ్యాకింగ్, డిజిటల్ ఫోరెన్సిక్స్, దర్యాప్తు ప్రక్రియలపై విద్యార్థులకు నిపుణులు శిక్షణ ఇచ్చారు. వెబ్ అప్లికేషన్ల భద్రత, నెట్‌వర్క్ రక్షణ, పాస్‌వర్డ్ భద్రత, సోషల్ ఇంజినీరింగ్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. హ్యాకథాన్‌లో భాగంగా విద్యార్థులు థ్రెట్ డిటెక్షన్, సైబర్ దాడుల గుర్తింపు, వల్నరబిలిటీ విశ్లేషణ, ఫిషింగ్ వంటి అంశాల్లో తమ సాంకేతిక నైపుణ్యాలను ప్రదర్శించారు.ముగింపు కార్యక్రమంలో విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానంతో పాటు సృజనాత్మక ఆలోచనలు, బృంద సమన్వయాన్ని పెంపొందిస్తాయని నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ నజీర్, సైబర్ సెక్యూరిటీ విభాగాధిపతి ప్రొఫెసర్ వి.చక్రధర్, డేటా సైన్స్ విభాగాధిపతి డాక్టర్ డి.ఎన్.వి.శ్యామ్‌కుమార్, సింథోక్వెస్ట్ సంస్థ సీనియర్ సైబర్ సెక్యూరిటీ అనలిస్ట్ సుజన్, ఆయన బృందం పాల్గొన్నారు. వర్క్‌షాప్ సమన్వయకర్తలు, అధ్యాపకులు కార్యక్రమ నిర్వహణలో కీలక పాత్ర పోషించారు.

## తక్కువ పెట్టుబడితో పుట్టగొడుగుల సాగు

**ఎస్సీ రైతులకు వ్యవసాయ కళాశాల శిక్షణ**



**బాపట్ల అక్టోబర్ 9 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**తక్కువ పెట్టుబడితో పుట్టగొడుగుల సాగు చేపట్టి రైతులు అదనపు ఆదాయం పొందవచ్చని బాపట్ల వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ షేక్ అబ్దుల్ సలాం తెలిపారు. కళాశాల పంట తెగుళ్ల శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఐసీఏఆర్ ఎస్సీ సబ్‌ప్లాన్ 2025--26లో భాగంగా పడమర పిన్నిబోయిన పాలెంలో ఎస్సీ రైతులకు పుట్టగొడుగుల సాగుపై శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ వ్యర్థాలైన గడ్డి, చొప్పతో చిన్న గదిలోనే పుట్టగొడుగులను పెంచవచ్చన్నారు. సుమారు రూ.500 నుంచి రూ.10 వేల పెట్టుబడితో సాగు ప్రారంభించే అవకాశం ఉందని వివరించారు. పాల పుట్టగొడుగుల పెంపకానికి మార్చి నుంచి అక్టోబర్ వరకు అనుకూల వాతావరణం ఉంటుందని, తగిన జాగ్రత్తలతో ఏడాది పొడవునా సాగు చేపట్టవచ్చని తెలిపారు.పుట్టగొడుగుల స్పాన్ తయారీ, బెడ్ల ఏర్పాటు, గదుల్లో ఉష్ణోగ్రత, వెలుతురు, కేసింగ్ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. వ్యాపారం ప్రారంభించే ముందు కృషి విజ్ఞాన కేంద్రాలు, ప్రభుత్వ సంస్థల ద్వారా శిక్షణ పొందాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా రైతులకు పుట్టగొడుగుల కల్చర్, స్పాన్ బ్యాగులు, సాగుపై రూపొందించిన పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు.

# ముందే వచ్చిన దసరా.. మాధురి విద్యాలయంలో పండగ వాతావరణం!

**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** మాధురి విద్యాలయంలో దసరా సంబరాలను శుక్రవారం ముందస్తుగా ఎంతో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాధురి విద్యాసంస్థల అధినేత కదారి తమ్మయ్య నాయుడు, ఆయన సతీమణి సీతదేవి ముఖ్య అతిథులుగా విచ్చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా విద్యార్థులు దుర్గామాత పది రూపాలను అద్భుతంగా ప్రదర్శించారు. దుర్గాదేవికి సంబంధించిన భక్తి పాటలు, ఆకర్షణీయమైన వేషధారణలతో విద్యార్థులు చేసిన ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.అనంతరం విద్యాసంస్థల అధినేత కదారి తమ్మయ్య నాయుడు మాట్లాడుతూ దసరా పండుగ విశిష్టతను వివరించారు. దసరా అంటే చెడుపై మంచి సాధించిన విజయమని, పది తలల రావణాసురుడిని సంహరించిన



సంతోషంతో జరుపుకొనే పండగని చెప్పారు. అలాగే మహిషాసురుడిని దుర్గాదేవి వధించిన రోజుగా దసరాను జరుపుకుంటామని ఆయన గుర్తుచేశారు. విద్యార్థులంతా దసరా సెలవులను జాగ్రత్తగా, సంతోషంగా జరుపుకోవాలని ఆయన కోరారు.కార్యక్రమం చివరలో రావణాసురుడి




బొమ్మను తమ్మయ్య నాయుడు అగ్నిబాణంతో దగ్ధం చేశారు. ఈ వేడుకల్లో మాధురి విద్యాసంస్థల డైరెక్టర్లు అంజలి, కౌశిక్, ప్రిన్సిపాల్ పద్మావతితో పాటు పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ చొరవతో గొల్లప్రోలు మున్సిపాలిటీకి మహర్దశ.. నెరవేరుతున్న 15 ఏళ్ల కల!

**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మరియు పిఠాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవతో గొల్లప్రోలు పురపాలక సంఘం సర్వాంగ సుందరంగా తయారుకాబోతోంది. నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గొల్లప్రోలు మున్సిపాలిటీకి నావీ గ్రాంట్ క్రింద మొత్తం 16 కోట్ల రూపాయల భారీ నిధులను మంజూరు చేయించారు. ఈ నిధులకు సంబంధించిన టెండరు ప్రక్రియ కూడా విజయవంతంగా పూర్తయినట్లు ఉన్నతాధికారులు వెల్లడించారు.

**15 ఏళ్ల నిరీక్షణకు తెర.. సొంత భవనంలోకి మున్సిపల్ కార్యాలయం**

గొల్లప్రోలు పంచాయతీ నుండి పురపాలక సంఘముగా పదోన్నతి చెంది 15 సంవత్సరాల కాలం పూర్తయినప్పటికీ, నేటికీ సరైన మున్సిపల్ కార్యాలయ భవనం లేని పరిస్థితి నెలకొంది. సుమారు ఐదు నెలల క్రితం మున్సిపల్ శాఖ మంత్రి మరియు కాకినాడ జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులైన పి. నారాయణ గొల్లప్రోలు మున్సిపల్ కార్యాలయ బిల్డింగును సందర్శించి ఇక్కడి ఇబ్బందులను స్వయంగా పరిశీలించారు. ఈ క్రమంలోనే స్థానిక శాసనసభ్యులు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధ వహించి నిధుల విడుదలకు అహర్నిశలు కృషి చేశారు.




**మంజూరైన రూ. 16 కోట్ల నిధుల వివరాలు**

రోడ్ల నిర్మాణం, మరమ్మతుల నిమిత్తం: రూ. 9.68 కోట్లు
నూతన మున్సిపల్ ఆఫీసు బిల్డింగ్ నిమిత్తం రూ. 2.83 కోట్లు
2 అధునాతన పార్కుల అభివృద్ధి నిమిత్తం రూ. 3.00 కోట్లు
సెంట్రల్ మీడియన్ కొరకు: రూ. 1.66 కోట్లు మంజూరయ్యాయి. టెండర్ ప్రక్రియ సైతం పూర్తికావడంతో, మంజూరైన అన్ని పనులను యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించి, అత్యంత త్వరితగతిన పూర్తి చేయవలసినదిగా ఉన్నతాధికారులు సంబంధిత కాంట్రాక్టర్లను, ఇంజనీరింగ్ విభాగాలను ఆదేశించారు. సొంత మున్సిపల్ భవనంతో పాటు రోడ్లు, పార్కులు, సెంట్రల్



మీడియన్ వంటి వసతులు సమకూరనుండటంతో గొల్లప్రోలు పట్టణ రూపురేఖలు పూర్తిగా మారిపోనున్నాయి. తమ నియోజకవర్గ ఎమ్మెల్యే, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవ పట్ల గొల్లప్రోలు మున్సిపల్ పరిధి ప్రజలు, నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# దసరా బన్నీ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి







**ఎన్నికల్లో గొడవలకు దూరంగా ఉండాలి!**

**బీజీ హళ్లి గ్రామంలో ప్రజలకు ఎస్సై దిలీప్ కుమార్ అవగాహన**

**హోళగుంద, అక్టోబర్ 9, ప్రజా జ్యోతి న్యూస్ –** రాబోయే దసరా బన్నీ ఉత్సవాలు, స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని హొళగుంద పోలీస్ స్టేషన్ ఎస్సై దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో బీజీ హళ్లి గ్రామంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు శాంతియుత వాతావరణంలో పండుగలను, ఎన్నికలను జరుపుకోవాలని పోలీసులు సూచించారు.బన్నీ ఉత్సవాల సమయంలో ఎవరూ గొడవలకు వెళ్లి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని, తమ కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎస్సై దిలీప్ కుమార్ సూచించారు. ఉత్సవాల సందర్భంగా సంయమనం పాటిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా సహకరించాలని కోరారు.అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని, రాజకీయ విభేదాలతో గొడవలకు దిగరాదని తెలిపారు. ప్రజలు చట్టాన్ని గౌరవిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని పిలుపునిచ్చారు.ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఆన్‌లైన్ మోసాలకు గురైతే వెంటనే 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. మహిళలపై ఎలాంటి నేరాలకు పాల్పడరాదని, మహిళల గౌరవం, భద్రతను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటిస్తూ ప్రమాదాలను నివారించాలని సూచించారు.పండుగలు ఆనందానికి ప్రతీకలుగా నిలవాలి.. ఎన్నికలు ప్రజాస్వామ్య పండుగగా ప్రశాంతంగా సాగాలి. ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యమని ఎస్సై దిలీప్ కుమార్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై నిఘా

**శాంతియుత ఎన్నికల నిర్వహణకు**

**జిల్లా ఎస్పీ కార్యాచరణ**

**బాపట్ల అక్టోబర్ 9 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం లేకుండా పోలీస్ యంత్రాంగం ముందస్తు చర్యలతో అప్రమత్తంగా ఉండాలని బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఆదేశించారు. గత ఎన్నికల అనుభవాలను పరిగణనలోకి తీసుకుని సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి, ఆయా ప్రాంతాల్లో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు.ఎన్నికల సన్నద్ధతపై శుక్రవారం జిల్లా పోలీస్ అధికారులతో నిర్వహించిన వర్చువల్ సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ, గతంలో ఎన్నికల సందర్భంగా ఘర్షణలు, వివాదాలు జరిగిన గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రస్తుత పరిస్థితులను అంచనా వేయడంతో పాటు, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా భద్రతా ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళి




అమలులో నిర్లక్ష్యం వహించరాదని, ఎన్నికల సంఘం నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. నోటిఫికేషన్ వెలువడినప్పటి నుంచి ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునే వాతావరణం కల్పించాలని పేర్కొన్నారు. సమావేశంలో బాపట్ల, చీరాల డీఎస్పీలు చంద్రమౌళి, మోయిన్‌తో పాటు ఎస్బీ సీఐ నారాయణ, డీసీఆర్‌బీ సీఐ శ్రీనివాసరావు, ఐటీ కోర్ ఎస్ఐ నాగేశ్వరరావు, జిల్లాలోని సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# తపాలా బిళ్ళలు దేశ సంస్కృతిని చరిత్రను తెలియచేస్తాయి

**రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కొట్టి భాస్కరరావు.**



**పోదూరు. ప్రజాజ్యోతి అక్టోబర్ 9.** భారతీయ తపాలా శాఖ విడుదల చేసే తపాలా బిళ్ళలు ప్రత్యేక కవర్లు దేశ సంస్కృతిని, దేశ చరిత్రను తెలియజేస్తాయని రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కొట్టి భాస్కరరావు పేర్కొన్నారు. ప్రపంచ తపాలా దినోత్సవం సందర్భంగా వేడంగి జిల్లా పరిషత్ హైస్కూల్ నందు స్థానిక శ్రీ కొట్టి సూర్యనారాయణ, కొట్టి వెంకట నరసమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ తపలా దినోత్సవ వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు కొట్టి భాస్కరరావు ఏర్పాటు చేసిన తపాలా బిళ్ళలు, ప్రత్యేక కవర్ల ప్రదర్శనను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆహ్వానితులు ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ మన దేశంలో స్వాతంత్రానంతరం ప్రముఖ వ్యక్తుల ఫోటోలతో తపాలా బిళ్ళలను ప్రత్యేక కవర్లను ఆయా సందర్భాలలో విడుదల చేసి వారిని గౌరవించడం ప్రారంభించారన్నారు. ఇటువంటి అరుదైన స్టాంపులను కవర్లను సేకరించడం కొందరికి హాబీగా ఉంటుందన్నారు. తపాలా బిళ్ళలు సేకరణ హాబీలకు రారాజుగా చెప్పవచ్చునన్నారు. స్టాంపులను సేకరించి వాటిని ప్రదర్శించే వారికి సమాజంలో గౌరవం పెరుగుతుంది అన్నారు. ఈ ప్రదర్శనలు తిలకించిన వారికి ప్రముఖ వ్యక్తుల విశేషాలు కొన్ని విజ్ఞాన విషయాలు తెలుస్తాయన్నారు. స్టాంపులు సేకరించడం తనకు ఎప్పటినుంచో హాబీగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ జి రామచంద్ర రావు మాట్లాడుతూ తమ పాఠశాలలో స్టాంపుల ప్రదర్శన ఏర్పాటు చేయడం విద్యార్థులకు అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. యస్ యమ్ సి కోఆప్షన్ మెంబర్ రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు బొలిశెట్టి విశ్వేశ్వర రావు మాట్లాడుతూ తపాలా శాఖ పలు రకాల స్టాంపులు విడుదల చేస్తూ ఉండేదని సాంకేతిక సౌకర్యాలు ఏర్పడిన తర్వాత తపాల బిల్లలు కవర్ల వాడకం తగ్గిందనన్నారు. కానీ తపాలా బిళ్ళలు చరిత్రకు సంస్కృతిక చిహ్నంగానే ఉంటాయన్నారు. ఈ సందర్భంగా స్థానిక బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ ఎ లిఖిత ను వేడంగి నుండి ఏపీఎంగా పనిచేసే బదిలీ అయిన సిహెచ్ విజయలక్ష్మి లను కొట్టి భాస్కరరావు కొట్టి రామంలు సంయుక్తముగా సముచిత రీతిన సత్కరించారు. పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ ఉపాధ్యక్షురాలు పినిశెట్టి సత్యవతి ఉపాధ్యాయులు డి సత్యనారాయణ డి రాజ్యలక్ష్మి డి వెంకటేశ్వర్లు పి చంద్రశేఖర రావు ఎస్ ఎన్ పరమేశ్వరి ఎం గోవిందరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జలదుర్గంలో బిన్ బ్యాగ్ విధానం పై అవగాహన




**(ప్రజాజ్యోతి న్యూస్) ప్యాపిలి: అక్టోబర్ 9** ప్యాపిలి మండలం జలదుర్గం గ్రామ పంచాయతీ పరిధిలో బిన్ బ్యాగ్ విధానంపై డిప్యూటీ ఎంపీడీఓ ప్రభాకర్, పీడీఓ బాల తిమ్మయ్య ప్రజలకు అవగాహన కల్పించారు. తడి, పొడి చెత్తను వేరు చేసి బిన్ బ్యాగుల్లో వేయాలని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మాతృభూమి సేవా సంఘం సేవలు అభినందనీయం

**-మాతృభూమి సేవా సంఘం సేవలు కొనియాడిన వైద్యులు.**



**అనంతగిరి మండలం. అక్టోబర్ 9. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. అనంతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతినెలా 9వ తేదీన నిర్వహించే గర్భిణీల సాధారణ వైద్య పరీక్షల సందర్భంగా మాతృభూమి సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భోజన వసతి కార్యక్రమం ఎంతో అభినందనీయమని డాక్టర్ చంద్రకాంత్ మరియు డాక్టర్ కళ్యాణ్ ప్రశంసించారు. సుదూర ప్రాంతాల నుండి కొండప్రాంతాల మీదుగా పరీక్షలకై తరలివస్తున్న గర్భిణీలకు, వారికి సహాయకులుగా వస్తున్న ఆశా కార్యకర్తలకు ఈ భోజన ఏర్పాట్లు గొప్ప ఊరటనిస్తు న్నాయని వారు తెలిపారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా మాతృభూమి సేవా సంఘం అధ్యక్షులు అల్లక రాజు మాట్లాడుతూ, దాతల ఉదారత, స్థానికుల సహకారం అందితే భవిష్యత్తులో గిరిజన ప్రాంతాల్లోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోనూ గర్భిణీలకు భోజనాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఇప్పటికే అనకాపల్లి జిల్లా సబ్బవరం, అల్లూరి సీతారామరాజు జిల్లాలోని అనంతగిరి, లంగుపర్తి ఆరోగ్య కేంద్రాలలో క్రమం తప్పకుండా భోజన సేవలు అందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. అల్లూరి జిల్లా అధ్యక్షులు కరకవలస నగేష్ మాట్లాడుతూ, నమ్మకమైన సేవకులు, ఆసక్తి గలవారు ముందుకు వస్తే గిరిజన మారుమూల ప్రాంతాల్లో సంఘం సేవలను మరింత విస్తరిస్తామని చెప్పారు. త్వరలోనే జిల్లా సమావేశాన్ని ఏర్పాటు చేసి, గర్భిణీలు మరియు స్థానిక ప్రజల సంక్షేమం కోసం మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలకు స్పష్టమైన కార్యాచరణను సిద్ధం చేస్తామని పేర్కొన్నారు. ఈ సేవా కార్యక్రమంలో సంఘం సభ్యులు కటారి ఈశ్వరరావు, హరి మహేష్, ఉదయ్, రమేష్, హెచ్. ఈ వెంకటలక్ష్మి, ఆశా సిబ్బంది మరియు స్థానిక గిరిజనులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మాతృభూమి సేవా సంఘం చేస్తున్న నిస్వార్థ సేవలను పలువురు అభినందించారు

## ఎల్లార్తి కందారమ్మ అవ్వ ఆలయ నిర్మాణానికి రూ.51 వేల విరాళం

**ఈ బి జి గోవింద్ గౌడ్,రాజేంద్ర గౌడ్‌ల ఆధ్యాత్మిక సేవకు గ్రామస్తుల అభినందనలు**



**హొళగుంద, అక్టోబర్ 9, ప్రజా జ్యోతి న్యూస్ –** హొళగుంద మండలం ఎల్లార్తి గ్రామంలో శ్రీ గురు కందారమ్మ అవ్వ దేవి నూతన ఆలయ నిర్మాణానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఈ బి జి గోవింద్ గౌడ్, టీడీపీ యువ నాయకులు రాజేంద్ర గౌడ్ కలిసి రూ.51,000 విరాళంగా అందించారు. గ్రామంలో ఆలయ నిర్మాణానికి తమ వంతు సహకారం అందిస్తూ ఆధ్యాత్మిక కార్యక్రమాల పట్ల తమకున్న ఆసక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎల్లార్తి గ్రామ టీడీపీ నాయకులు సర్దార్, మహేష్, ఆలయ కమిటీ చైర్మన్ జడేశ, వెంకటేష్, తరణాథ్, టీ. తిమ్మయ్యతో పాటు గ్రామస్తుల గోవింద్ గౌడ్‌ను శాలువా, పూలహారాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గోవింద్ గౌడ్ మాట్లాడుతూ.. దేవాలయాల నిర్మాణం మన ఆధ్యాత్మిక సంప్రదాయాలకు, గ్రామ ఐక్యతకు ప్రతీక అని పేర్కొన్నారు. శ్రీ గురు కందారమ్మ అవ్వ దేవి నూతన ఆలయ నిర్మాణం విజయవంతంగా పూర్తికావాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజలతో కలిసి ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## బాలయ్య ఆదేశంతో తీరిన దాహార్తి.. వీవర్స్ కాలనీలో పరవళ్లు తొక్కిన గంగమ్మ

**సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు తెదేపా నాయకులు హెచ్ ఎం రాము**



**హిందూపురం: ప్రజా జ్యోతి న్యూస్: అక్టోబర్09: శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో అంజి:**హిందూపురం శాసనసభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు కిరికెర పంచాయతీ వీవర్స్ కాలనీలో తాగునీటి సమస్య పరిష్కారానికి శ్రీకారం చుట్టారు కాలనీవాసుల దాహార్తిని తీర్చడమే లక్ష్యంగా చేపట్టిన నూతన బోర్‌వెల్ తవ్వకాల్లో ఏకంగా 2 1/5 ఇంచుల మేర పుష్కలంగా నీరు పడింది. బోరు నుంచి నీరు సమృద్ధిగా రావడంతో వీవర్స్ కాలనీ ప్రజల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి తమ సమస్యపై తక్షణమే స్పందించి తాగునీటి వసతి కల్పించిన ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ స్థానిక ప్రజలు చేనేత కుటుంబాలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారుఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ హెచ్ ఎన్ రాము నాయకులు నాగేంద్ర బాబు నందీష్ మధు సుగురు రామాంజి సతీష్ అన్వేష్ పవన్ రమేష్‌లతో పాటు జనసేన రాము కూటమి నాయకులు మరియు పెద్ద ఎత్తున స్థానిక యువత పాల్గొన్నారు

## ఏకగ్రీవంగా లోలుగు జెడ్పీ హైస్కూల్ ఎన్నికలో కూటమి అభ్యర్థుల విజయం





**చైర్మన్‌గా పిన్నింటి పద్మావతి, వైస్ చైర్మన్‌గా లోలుగు రామినాయుడు ఎన్నిక**

**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండలం లోలుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధించారు. ఆమదాలవలస ఎమ్మెల్యే, ఏపీ ప్రభుత్వ పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ మద్దతుతో బరిలో నిలిచిన అభ్యర్థులు చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను కైవసం చేసుకున్నారు. ఈ ఎన్నికల్లో చైర్మన్‌గా పిన్నింటి పద్మావతి, వైస్ చైర్మన్‌గా లోలుగు రామినాయుడు విజయం సాధించారు. ఎమ్మెల్యే కూన రవికుమార్ మద్దతుతో పోటీ చేసిన అభ్యర్థులు రెండు కీలక పదవులను దక్కించుకోవడంతో కూటమి శ్రేణుల్లో ఆనందం వ్యక్తమైంది. మండలలోలుగు కూటమి నాయకులు, కార్యకర్తల సమన్వయం అభ్యర్థుల కృషి ఈ విజయానికి దోహదపడ్డాయని జిల్లా తెలుగు యువత కార్యదర్శి లోలుగు వెంకట్ పేర్కొన్నారు. విజయం సాధించిన చైర్మన్ పిన్నింటి పద్మావతి, వైస్ చైర్మన్ లోలుగు రామినాయుడుకు ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ ,పి. ఎ .సి.ఎస్ చైర్మెన్ వండాన మురళీ జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు మాజీ ఎ.ఎం.సి చైర్మెన్ అన్నెపు రాము ,మండల ఉపాధ్య క్షులు బాడాన శేషగిరి మండల తెలుగు యువత అధ్యక్షులు కండాపు శ్రీనివాసరావు లోలుగు కామరాజు నరేంద్ర నాయుడు కూటమి నాయకులు కార్యకర్తలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు

**పూల సింగిడితో కళకళలాడిన గౌరీదేవిపేట, తోటపల్లి పాఠశాలలు**

**ఆటపాటలు, కోలాటాలతో సందడి చేసిన విద్యార్థినులు,ఉపాధ్యాయులు**



**ఎటపాక, అక్టోబర్ 9 (ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని పలు విద్యా సంస్థల్లో శుక్రవారం ముందస్తు బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. గౌరీదేవిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయిని స్వరాజ్య లక్ష్మి ఆధ్వర్యంలో, తోటపల్లి శ్రీ ఆదిత్య స్కూల్‌లో ప్రిన్సిపల్ వెంకట రాజ్యలక్ష్మి పర్యవేక్షణలో ప్రీ ప్రైమరీ విద్యార్థులతో కలిసి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థినులు రంగురంగుల తంగేడు, గునుగు, బంతి పూలతో బతుకమ్మలను ఆకర్షణీయంగా పేర్చారు. అనంతరం బతుకమ్మలను మధ్యలో ఉంచి చుట్టూ తిరుగుతూ "బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో" అంటూ లయబద్ధంగా పాటలు పాడుతూ, చప్పట్లు కొడుతూ చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. చిన్నారులు సంప్రదాయ దుస్తుల్లో హాజరై సందడి చేశారు. తెలుగు సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పూల పండుగ విశిష్టతను భావితరాలకు తెలియజేసేందుకే పాఠశాలల్లో ఈ సంబరాలు చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ మల్లిక, ఉపాధ్యాయులు జయంతి, వాసవి, లక్ష్మి, శ్రీనివాస్ తో పాటు బోధనేతర సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా లోలుగు జెడ్పీ హైస్కూల్ ఎన్నికలో కూటమి అభ్యర్థుల విజయం

**– చైర్మన్‌గా పిన్నింటి పద్మావతి, వైస్ చైర్మన్‌గా లోలుగు రామినాయుడు ఎన్నిక**



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**పొందూరు మండలం లోలుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధించారు. ఆమదాలవలస ఎమ్మెల్యే, ఏపీ ప్రభుత్వ పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ మద్దతుతో బరిలో నిలిచిన అభ్యర్థులు చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను కైవసం చేసుకున్నారు. ఈ ఎన్నికల్లో చైర్మన్‌గా పిన్నింటి పద్మావతి, వైస్ చైర్మన్‌గా లోలుగు రామినాయుడు విజయం సాధించారు. ఎమ్మెల్యే కూన రవికుమార్ మద్దతుతో పోటీ చేసిన అభ్యర్థులు రెండు కీలక పదవులను దక్కించుకోవడంతో కూటమి శ్రేణుల్లో ఆనందం వ్యక్తమైంది. మండల ,లోలుగు కూటమి నాయకులు, కార్యకర్తల సమన్వయం, అభ్యర్థుల కృషి ఈ విజయానికి దోహదపడ్డాయని జిల్లా తెలుగు యువత కార్యదర్శి లోలుగు వెంకట్ పేర్కొన్నారు. విజయం సాధించిన చైర్మన్ పిన్నింటి పద్మావతి, వైస్ చైర్మన్ లోలుగు రామినాయుడుకు ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ ,పి. ఎ .సి.ఎస్ చైర్మెన్ వండాన మురళీ , జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు , మాజీ ఎ.ఎం.సి చైర్మెన్ అన్నెపు రాము ,మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి , మండల తెలుగు యువత అధ్యక్షులు కండాపు శ్రీనివాసరావు ,లోలుగు కామరాజు నరేంద్ర నాయుడు కూటమి నాయకులు , కార్యకర్తలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కూటమి పాలన "మూడు మోసాలు ఆరు అబద్ధాలు"

**తప్పులను కప్పిపుచ్చుకోవడానికే సమయం కేటాయిస్తున్న కూటమి**

**హౌసింగ్ స్కామ్ పై విచారణ కు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సిద్ధం**

**మరి సీజ్ ద షిప్ ఏమైందో మంత్రి నాదెండ్ల చెబుతారా?**



**కాకినాడ (ప్రజా జ్యోతి)** రాష్ట్రంలో కూటమి పరిపాలన మూడు మోసాలు ఆరు అబద్దాలు అన్న చందంగా ఉందని ఎద్దేవా చేసారు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి. శుక్రవారం ఆమె విడుదల చేసిన పత్రికా ప్రకటనలో లేనిపోని అపోహలు సృష్టించడం తప్ప రాష్ట్రంలో పరిపాలనపై ప్రభుత్వం దృష్టి సారించడం లేదని విమర్శించారు. ఇటీవల రాష్ట్రానికి వస్తున్న కేంద్ర మంత్రులకు అసత్యాలతో కూడిన స్క్రిప్ట్ లు ఇచ్చి మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిపై లేనిపోని నిందలు వేయడం పరిపాటిగా మారిందన్నారు. తాము చేయలేని పనిని మరోకరు చేస్తే ప్రశంసించడం కూడా ఈ ప్రభుత్వానికి తెలియకపోవడం విచారకరమన్నారు. సివిల్ సప్లైస్ శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తన శాఖలో జరుగుతున్న అక్రమ బియ్యం రవాణాపై నోరు మెదకపోగా, గత ప్రభుత్వంలో ఇళ్ల నిర్మాణంలో అవినీతి అంటూ అసత్యాలను మాట్లాడుతూ ప్రజల్లో లేనిపోని అపోహలు సృష్టిస్తున్నారని విమర్శించారు. అయితే గత ప్రభుత్వంలో జరిగింది అంటున్న హౌసింగ్ అవినీతిపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విచారణకు సిద్ధంగా ఉందని, కాకినాడ పోర్టు కేంద్రంగా జరిగిన బియ్యం రవాణాపై ఎందుకు చర్యలు చేపట్టలేదో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. సీజ్ ద షిప్ అంటూ చేసిన హడావిడికి కారణాలేంటో కూడా వివరించాలన్నారు. ఇప్పుడు బియ్యం రవాణా ఎవరు చేస్తున్నారో ప్రజలకు పూర్తిగా తెలుసన్నారు. గత ప్రభుత్వంలో ఎంతో పారదర్శకంగా 71 వేల ఎకరాలకు పైగా భూమిని సేకరించి 31 లక్షల మందికి అక్కచెల్లెమ్మల కుటుంబాల్లో ఆనందం నింపింది మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని గుర్తు పెట్టుకోవాలనన్నారు. మంజూరు చేసిన స్థలాల్లో ఇప్పటికే సుమారు 9 లక్షల మంది లబ్దిదారులు ఇళ్ల నిర్మాణ పూర్తి చేసినట్టు కేంద్ర గృహ నిర్మాణ మంత్రిత్వ శాఖ పార్లమెంట్ లో ప్రకటించిన విషయం మంత్రి నాదెండ్ల తెలుసుకోవాలన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయలేక అధికారం చేపట్టి రెండున్నరేళ్ళు పూర్తవుతున్నా ఆ తప్పును ఇప్పటికీ గత ప్రభుత్వంపై నెడుతూ పబ్బం గడుపుకోవడం సరికాదన్నారు. అసత్యాలు, మోసాలను కట్టిపెట్టి ఇప్పటికైనా పరిపాలనపై దృష్టి సారించకపోతే ప్రజల సరైన సమయంలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు జమ్మలమడక నాగమణి.

# ఆర్టీసీ బస్సు వేయండి.. గిరిజన గుండె కోత వినండి.

## దముకు - నిమ్మలపాడు మార్గంలో ఆర్టీసీ బస్సు వేయండి.



**ప్రజాప్రతినిధులు, అధికారులకు గిరిజనుల వేడుకోలు. అనంతగిరి మండలం అక్టోబర్ 9. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలంలోని దముకు నుండి నిమ్మలపాడు వరకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించి, తమ రవాణా కష్టాలను తీర్చాలని వాలసి, నిమ్మలపాడు గ్రామ ప్రజలు శుక్రవారం విజయనగరం ఏపీఎస్ఆర్టీసీ రీజనల్ అధికారి సియ్యారి దొన్ను దొర, గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్‌లను కలిసి వినతిపత్రం సమర్పించారు. గిరిజన ప్రాంతాల్లోని రైతులు, సామాన్య ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని వెంటనే బస్సు సర్వీసును ప్రారంభించాలని వారు కోరారు. దముకు నుండి నిమ్మలపాడు మధ్య సుమారు 15. కిలోమీటర్ల పొడవునా సరైన రవాణా సౌకర్యం లేకపోవడంతో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, ఈ మార్గంలో నిత్యం ప్రయాణించే గిరిజనులు, ప్రైవేటు జీపులు, ఆటోలపైనే ఆధారపడాల్సి వస్తోంది. దీన్ని ఆసరాగా చేసుకుని ప్రైవేట్ వాహనదారులు ఇష్టారాజ్యంగా అధిక చార్జీలు వసూలు చేస్తున్నారని, నిరుపేద కుటుంబాలు అంత భారాన్ని మోయలేకపోతున్నాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెటింగ్‌కు దూరమవుతున్న రైతులు, నిత్యవసరాలకు తిప్పలు స్థానిక రైతులు తాము పండించిన పంటలను, అటవీ ఉత్పత్తులను సమీపంలోని సంతలకు తరలించి విక్రయించుకోవాలన్నా, కనీస నిత్యవసర వస్తువులు కొనుగోలు చేయాలన్నా ఈ 15 కిలోమీటర్ల ప్రయాణం వీరికి ఒక పెద్ద సవాలుగా మారింది. రవాణా ఖర్చులకే ఎక్కువ మొత్తం ఖర్చవుతుండటంతో కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర దక్కడం లేదని రైతులు వాపోతున్నారు. వృద్ధులు, గర్భిణులు, విద్యార్థులు అత్యవసర సమయాల్లో ఆసుపత్రులకు, పాఠశాలలకు వెళ్లడానికి పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. న్యాయం చేయాలని విజ్ఞప్తి ఈ సుదీర్ఘ రవాణా ఇబ్బందులను అధిగమించడానికి ఆర్టీసీ బస్సు ఒక్కటే శాశ్వత పరిష్కారమని నిమ్మలపాడు, వాలసి గ్రామస్తులు స్పష్టం చేశారు. విజయనగరం ఏపీఎస్ఆర్టీసీ యంత్రాంగం, జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ప్రత్యేక చొరవ తీసుకుని, ఈ గిరిజన రూట్‌లో తక్షణమే బస్సు సౌకర్యం కల్పించి తమకు న్యాయం చేయాలని స్థానిక ప్రజలు, రైతులు చేతులు జోడించి వేడుకుంటున్నారు. కార్యక్రమంలో టి.డి.పి మాజీ మండల అధ్యక్షుడు బుజ్జిబాబు, టిడిపి అనంతగిరి మండల ప్రధాన కార్యదర్శి నరేంద్ర, సుందర్ రావు, లక్ష్మణ్, భీమరాజు, మహిళ మండల అధ్యక్షురాలు నిర్మల, పలువురు రైతులు పాల్గొన్నారు.

# రెండేళ్లుగా సమస్య.. అధికారులకు కనిపించడం లేదా?

- కోటిపల్లి,మజ్జిల పేట పాఠశాల్లో తరగతుల విలీనంపై తల్లిదండ్రుల ఆగ్రహం
- ఎస్ఎంసీ ఎన్నికలను బహిష్కరించిన తల్లిదండ్రులు
- పలుమార్లు వినతిపత్రాలు ఇచ్చినా పరిష్కారం శూన్యం అంటూ ఆవేదన







**పొందూరు,ప్రజాజ్యోతి న్యూస్ :**విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన సమస్యను పరిష్కరించడంలో అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని కోటిపల్లి,మజ్జిల పేట గ్రామ విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నించారు.పొందూరు మండలం లోని కోటిపల్లి, మజ్జిలపేట పాఠశాలల్లో ఎస్ఎంసీ ఎన్నికలను విద్యార్థుల తల్లిదండ్రులు బహిష్కరించారు. గత నెల 29వ తేదీన నిర్వహించిన ఎన్నికలు జరగకుండా పెండింగ్‌లో ఉన్న పాఠశాలల్లో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం నాడు అధికారులు తిరిగి ఎన్నికలు నిర్వహించగా,మజ్జిలపేటలో జరుగుతున్న ఎన్నికలకు హాజరుకాకుండా తల్లిదండ్రులు తమ సమస్యను లేవనెత్తారు.కోటిపల్లి పాఠశాలలోని 3, 4, 5 తరగతులను ఇటీవల మజ్జిలపేట ప్రాథమిక పాఠశాలలో విలీనం చేయడంపై తల్లిదండ్రులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. తమ పిల్లలు చదువుతున్న కోటిపల్లి పాఠశాలలోనే ఆయా తరగతులను కొనసాగించాలని డిమాండ్ చేశారు. తరగతుల విలీనం తమకు ఆమోదయోగ్యం కాదని, పూర్వపు పరిస్థితిని పునరుద్ధరించే వరకు వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేస్తున్నారు.

**వినతిపత్రాలు ఇచ్చినా పట్టించుకోరా? :**

గత రెండేళ్లుగా ఈ సమస్య కొనసాగుతోందని తల్లిదండ్రులు తెలిపారు. సమస్య పరిష్కారం కోసం పలుమార్లు ఉన్నతాధికారులను కలిసి వినతిపత్రాలు అందజేసినా ఫలితం లేకుండా పోయిందని వాపోయారు. తమ సమస్య అధికారుల దృష్టికి వెళ్లలేదా? లేక తెలిసినా పట్టించుకోవడం లేదా? అని ప్రశ్నించారు. ఇంతకాలంగా ఎదురుచూస్తున్నా పరిష్కారం లభించకపోవడంతో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గతంలో ఎమ్మెల్యే కూన రవికుమార్ కు తమ సమస్యను తీసుకువెళ్లడం జరిగిందని ఆయన సానుకూలంగా స్పందించి యధావిధిగా కోటిపల్లి లో 1 నుండి 5 తరగతులు కొనసాగించాలని జిల్లా డి.ఈ.ఓ కు ఆదేశాలు జారీ చేయగా ఆయన ద్వారా అమరావతిలో విద్యా శాఖ కమిషన్ కు లేఖ పంపించడం జరిగిందని ,అక్కడి నుండి ఇంకా ఎటువంటి నివేదిక రాని సమయంలో తమ పాఠశాలల్లో ఎన్నికలు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు.

**సమస్య పరిష్కారమయ్యే వరకు ఎన్నికలకు దూరమే!**

కోటిపల్లి పాఠశాలలో 3, 4, 5 తరగతులను యథావిధిగా కొనసాగించే వరకు ఎస్ఎంసీ ఎన్నికల్లో పాల్గొనబోమని తల్లిదండ్రులు తేల్చిచెప్పారు. ఎన్నిసార్లు ఎన్నికలు నిర్వహించినా తమ నిర్ణయంలో మార్పు ఉండదని హెచ్చరించారు.గతంలో విద్యాశాఖ అధికారి తీసుకున్న నిర్ణయం వల్లే ప్రస్తుత పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, తమ సమస్యను పరిష్కరించాలని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. విద్యార్థుల చదువుకు సంబంధించిన అంశాన్ని మరింత కాలం పెండింగ్‌లో ఉంచకుండా, కోటిపల్లి పాఠశాలలోనే 3, 4, 5 తరగతులను కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# పశుగ్రాస సాగుకు ప్రభుత్వ ప్రోత్సాహం

- ఆసక్తి ఉన్న రైతులు దరఖాస్తు చేసుకోవాలి
- వి.బి.జి. రామ్ జి నిధులతో పశుగ్రాస సాగుకు ఆర్థిక సహాయం
- రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- ఎంపీడీవో వాసుదేవరావు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**పాడి పరిశ్రమ, పశుసంపద అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తూ, రైతులు తమ పశువులకు అవసరమైన పశుగ్రాసాన్ని స్వయంగా సాగు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తోందని ఎంపీడీవో సాహిని వాసుదేవరావు తెలిపారు. పొందూరు మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో వెటర్నరీ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ వాసుదేవ రావు మాట్లాడుతూ వి.బి.జి. రామ్ జి నిధులతో దీర్ఘకాలిక పెరినియల్ పశుగ్రాసం సాగు చేసుకునేందుకు ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసిందని పేర్కొన్నారు.ఈ పథకం ద్వారా పశువుల సంఖ్యను బట్టి రైతులకు పశుగ్రాస సాగు విస్తీర్ణం, నిర్వహణ ఖర్చుల కోసం ఆర్థిక సహాయం అందించే అవకాశం ఉందన్నారు.రెండు పశువులు ఉన్న రైతులు 25 సెంట్ల విస్తీర్ణంలో గడ్డి పెంచేందుకు సుమారు రూ.18,000, మూడు నుంచి ఐదు పశువులు ఉన్న రైతులు 50 సెంట్లలో సాగు చేసేందుకు సుమారు రూ.35,000, ఐదు కంటే ఎక్కువ పశువులు ఉన్న రైతులు ఒక ఎకరంలో పశుగ్రాసం సాగు చేసేందుకు సుమారు రూ.69,000 చొప్పున రెండేళ్ల నిర్వహణ వ్యయాల కోసం పొందే అవకాశం కల్పించినట్లు వివరించారు.పశుగ్రాస సాగుపై రైతులకు అవగాహన కల్పించి , ఆసక్తి ఉన్న రైతుల నుంచి వెంటనే దరఖాస్తులు సేకరించి ఎంపీడీవో కార్యాలయానికి అందజేయాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు.పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పశువులకు అవసరమైన పచ్చిమేతను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఏపీవో శ్రీనివాస్‌తో ఈసీ, టీఏలు పాల్గొన్నారు.

# జొన్నాడలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్సార్‌టీయూసీ కమిటీ ఆత్మీయ సమావేశం





**ఆలమూరు అక్టోబర్ 9(ప్రజాజ్యోతి):**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వైఎస్సార్‌టీయూసీ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆలమూరు మండలం జొన్నాడ గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వైఎస్ఆర్ టియూసి సెక్రటరీ గొలుగూరి సూర్రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి పాల్గొని, కార్మిక సంఘం నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి పలు అంశాలపై మాట్లాడారు. కార్మికుల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణ, వారు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో కార్మిక సంఘాల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. కార్మికులంతా ఐక్యంగా ఉంటూ తమ హక్కుల సాధన కోసం కృషి చేయాలని, కార్మికుల సమస్యలను పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కార్మికుల సంక్షేమానికి, వారి అభ్యున్నతికి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఈ ఆత్మీయ సమావేశం కార్మిక సంఘం నాయకులు, కార్యకర్తల మధ్య పరస్పర ఐక్యతను పెంపొందించడంతో పాటు భవిష్యత్తులో చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించేందుకు దోహదపడింది. ఈ కార్యక్రమంలో మండల వైకాపా అధ్యక్షుడు తమ్మన శ్రీనివాసు, ద్వారంపూడి సత్యనారాయణ రెడ్డి (దొరబాబు), కర్రి నాగిరెడ్డి, డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు, నాంద్ర నాగమోహన్ రెడ్డి, నెక్కంటి వెంకటరాయుడు (బుజ్జి), గొలుగూరి సూర్రెడ్డి, తోరాటి లక్ష్మణరావు, గుణ్ణం రాంబాబు, దియ్యన పెద్దకాపు, తోరాటి రాంబాబు, ఆకుల సాయి వరప్రసాద్,పలువురు వైకాపా నాయకులు,వైఎస్సార్‌టీయూసీ కమిటీ నాయకులు,కార్మిక సంఘం ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## సిబ్బంది సమస్యల పరిష్కారానికి ఎస్పీ ప్రాధాన్యం

**గ్రీవెన్స్ డేలో వినతుల స్వీకరణ. అధికారులకు ఆదేశాలు**



**గుంటూరు అక్టోబరు 9 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ, వారి సమస్యలను శాఖ నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డేలో వివిధ పోలీస్ స్టేషన్లు, విభాగాల్లో పనిచేస్తున్న సిబ్బంది నుంచి వ్యక్తిగత, సేవాపరమైన వినతులను స్వీకరించారు.బదిలీలు, పదోన్నతులు, సెలవులు, వైద్య అవసరాలు, ఇతర పరిపాలనా అంశాలకు సంబంధించిన అర్జీలను పరిశీలించి, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సిబ్బంది సమస్యలు సకాలంలో పరిష్కారమైతే విధి నిర్వహణలో సామర్థ్యం, నిబద్ధత పెరుగుతాయని పేర్కొన్నారు. పోలీస్ సిబ్బంది క్రమశిక్షణ, సమయపాలనతో విధులు నిర్వహిస్తూ ప్రజలతో మర్యాదపూర్వకంగా మెలగాలని, ప్రజల్లో పోలీస్ శాఖపై నమ్మకాన్ని పెంపొందించేలా సేవలందించాలని సూచించారు. సిబ్బంది సంక్షేమానికి జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎస్పీ స్పష్టం చేశారు.

## పశుగ్రాస సాగుకు ప్రభుత్వ ప్రోత్సాహం

- ఆసక్తి ఉన్న రైతులు దరఖాస్తు చేసుకోవాలి
- వి.బి.జి. రామ్ జి నిధులతో పశుగ్రాస సాగుకు ఆర్థిక సహాయం
- రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- ఎంపీడీవో వాసుదేవరావు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** పాడి పరిశ్రమ, పశుసంపద అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తూ, రైతులు తమ పశువులకు అవసరమైన పశుగ్రాసాన్ని స్వయంగా సాగు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తోందని ఎంపీడీవో సాహిని వాసుదేవరావు తెలిపారు. పొందూరు మండల కేంద్రంలోఎంపీడీవో కార్యాలయంలో వెటర్నరీ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ వాసుదేవ రావు మాట్లాడుతూ వి.బి.జి. రామ్ జి నిధులతో దీర్ఘకాలిక పెరినియల్ పశుగ్రాసం సాగు చేసుకునేందుకు ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసిందని పేర్కొన్నారు.ఈ పథకం ద్వారా పశువుల సంఖ్యను బట్టి రైతులకు పశుగ్రాస సాగు విస్తీర్ణం, నిర్వహణ ఖర్చుల కోసం ఆర్థిక సహాయం అందించే అవకాశం ఉందన్నారు.రెండు పశువులు ఉన్న రైతులు 25 సెంట్ల విస్తీర్ణంలో గడ్డి పెంచేందుకు సుమారు రూ.18,000, మూడు నుంచి ఐదు పశువులు ఉన్న రైతులు 50 సెంట్లలో సాగు చేసేందుకు సుమారు రూ.35,000, ఐదు కంటే ఎక్కువ పశువులు ఉన్న రైతులు ఒక ఎకరంలో పశుగ్రాసం సాగు చేసేందుకు సుమారు రూ.69,000 చొప్పున రెండేళ్ల నిర్వహణ వ్యయాల కోసం పొందే అవకాశం కల్పించినట్లు వివరించారు.పశుగ్రాస సాగుపై రైతులకు అవగాహన కల్పించి , ఆసక్తి ఉన్న రైతుల నుంచి వెంటనే దరఖాస్తులు సేకరించి ఎంపీడీవో కార్యాలయానికి అందజేయాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు.పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పశువులకు అవసరమైన పచ్చిమేతను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఏపీవో శ్రీనివాస్‌తో ఈసీ, టీఏలు పాల్గొన్నారు.

## బహుజన రాజకీయ చైతన్యానికి మార్గదర్శి కాన్షీరామ్..

**కాన్షీరామ్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు**





**హోళగుంద, అక్టోబర్ 9, ప్రజా జ్యోతి న్యూస్** బహుజన సమాజ అభ్యున్నతి, సామాజిక న్యాయం, సమానత్వం, ఆత్మగౌరవం కోసం జీవితాంతం కృషి చేసిన మాన్యవర్ కాన్షీరామ్ సేవలు చిరస్మరణీయమని తెలుగు యువత రాష్ట్ర మాజీ కార్యదర్శి చిన్నహ్యాట శేషగిరి పేర్కొన్నారు. కాన్షీరామ్ 20వ వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం హోళగుందలోని శ్రీ బాలాజీ పెట్రోల్ బంక్ ఆవరణంలో ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాన్షీరామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బహుజనుల హక్కుల సాధన, సామాజిక సమానత్వం, రాజకీయ చైతన్యం కోసం ఆయన చేసిన కృషిని స్మరించుకున్నారు.బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ,బహుజన సమాజాన్ని సంఘటితం చేయడంలో కాన్షీరామ్ కీలక పాత్ర పోషించారని నాయకులు గుర్తుచేశారు. సమాజంలో అణగారిన వర్గాలకు రాజకీయంగా, సామాజికంగా సముచిత స్థానం కల్పించేందుకు ఆయన చేసిన ప్రయత్నాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.యువత విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తూ, బహుజనుల్లో ఐక్యతను పెంపొందించాలని, మహనీయుల ఆశయాలను ఆచరణలో పెట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, యువకులు, బహుజన సంఘాల ప్రతినిధులు,కాన్షీరామ్ అభిమానులు పాల్గొని ఆయనకు ఘన నివాళులర్పించారు.

# బీసీలను చంద్రబాబు దగా చేశారు

**- 34 శాతం రిజర్వేషన్ల పేరిట బీసీల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టారు**
**- సుప్రీంకోర్టు తీర్పు చంద్రబాబుకు చెంపపెట్టు**
**- బీసీలను మోసగించే కుటిల ప్రయత్నాలు మానుకోవాలి**
**- చట్టపరంగా పరిష్కారం చూపాలి**
**- మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం**

**ఆమదాలవలస, ప్రజాజ్యోతి న్యూస్:**స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ముఖ్యమంత్రి చంద్రబాబుకు చెంపపెట్టు వంటిదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు, శ్రీకాకుళం పార్లమెంటరీ సమన్వయకర్త తమ్మినేని సీతారాం విమర్శించారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు బీసీల ఆత్మగౌరవాన్ని, హక్కులను తాకట్టు పెట్టే విధంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.గురువారం ఆమదాలవలసలోని తన నివాసం నుంచి విడుదల చేసిన ప్రెస్ నోట్‌లో ఆయన కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు.

**బీసీలను మోసగించే ప్రయత్నాలు మానుకోవాలి :**
బీసీలను మభ్యపెట్టే రాజకీయాలు ఇకనైనా ఆపాలని తమ్మినేని సీతారాం డిమాండ్ చేశారు. నలభై ఏళ్ల రాజకీయ అనుభవం ఉందని, దశాబ్దాల పాటు ముఖ్యమంత్రిగా పనిచేశానని చెప్పుకునే చంద్రబాబుకు రిజర్వేషన్లపై రాజ్యాంగపరమైన నిబంధనలు తెలియవా అని ప్రశ్నించారు. స్థానిక సంస్థల్లో బీసీలకు న్యాయం చేయాలనే చిత్తశుద్ధి ఉంటే, న్యాయస్థానాల్లో నిలబడేలా చట్టబద్ధమైన చర్యలు ఎందుకు తీసుకోలేదని నిలదీశారు.

**శాస్త్రీయ అధ్యయనం లేకుండా రిజర్వేషన్లు ఎలా కల్పిస్తారు?**
రిజర్వేషన్ల విషయంలో శాస్త్రీయ అధ్యయనం, డెడికేటెడ్ కమిషన్ నివేదిక కీలకమని తమ్మినేని పేర్కొన్నారు. జనాభా గణాంకాలు, సామాజిక వెనుకబాటుతనంపై సమగ్ర అధ్యయనం చేయకుండా 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవోలు జారీ చేయడం వల్ల న్యాయపరమైన చిక్కులు ఎదురయ్యాయని ఆరోపించారు. హైకోర్టు తీర్పు తర్వాత సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని చెప్పడం కాలయాపన మాత్రమేనని విమర్శించారు.

**ఎన్నికల భయంతోనే బీసీ రిజర్వేషన్ల అంశం తెరపైకి తెచ్చారు**
స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకతను చూసి చంద్రబాబు భయపడుతున్నారని తమ్మినేని ఆరోపించారు. ఎన్నికలను వాయిదా వేయించేందుకు, ఎన్నికల నుంచి తప్పించుకునేందుకు బీసీ రిజర్వేషన్ల అంశాన్ని అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. బీసీలకు న్యాయం చేయడం కంటే ఎన్నికల నుంచి తప్పించుకోవడమే ప్రభుత్వ అసలు ఉద్దేశమని ఆరోపించారు.

**బీసీలు టీడీపీకి కేవలం ఓటు బ్యాంకేనా?**
ఎన్నికలు వచ్చినప్పుడు బీసీలే తమకు వెన్నెముక అని చెప్పే టీడీపీ, అధికారంలోకి వచ్చిన తర్వాత వారి హక్కులను విస్మరిస్తోందని తమ్మినేని మండిపడ్డారు. బీసీలను రాజకీయంగా పావులుగా ఉపయోగించుకుంటూ వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ప్రయత్నాలు చేస్తోందని విమర్శించారు. నిజంగా బీసీల సంక్షేమంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో అనుసరించిన విధంగా చట్టబద్ధమైన ప్రక్రియను ఎందుకు అనుసరించలేదని ప్రశ్నించారు.




**వైఎస్సార్‌సీపీపై నిందలు వేయడం మానుకోవాలి**
ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై నిందలు వేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని తమ్మినేని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల అంశంలో వైఎస్సార్‌సీపీనే అడ్డుపడుతోందంటూ చేస్తున్న ప్రచారం సరికాదన్నారు. ప్రభుత్వం తన బాధ్యతను గుర్తించి, న్యాయస్థానాల్లో నిలబడేలా రిజర్వేషన్ల సమస్యకు పరిష్కారం చూపాలని సూచించారు.

**బీసీలకు చట్టబద్ధమైన పరిష్కారం చూపాలి**
రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీలు ప్రభుత్వ వైఖరిని గమనిస్తున్నారని తమ్మినేని సీతారాం అన్నారు. బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ప్రయత్నాలను మానుకొని, రాజ్యాంగబద్ధంగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. బీసీలను మోసగించే రాజకీయాలకు స్వస్తి పలికి, రిజర్వేషన్ల అంశంపై చట్టపరమైన పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు. బీసీల హక్కులు, ఆత్మగౌరవం విషయంలో ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన కోరారు.

# వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు భద్రత కల్పించాలి

**- కాంట్రాక్టు ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి**
**- మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం**

**శ్రీకాకుళం , ప్రజాజ్యోతి న్యూస్ :** కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోనూ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు వైద్య సేవలందించిన కాంట్రాక్టు ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఏపీ మాజీ స్పీకర్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు , శ్రీకాకుళం పార్లమెంటరీ పార్టీ సమన్వయకర్త తమ్మినేని సీతారాం అన్నారు. వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఆయన కోరారు.శుక్రవారం శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రిలో కాంట్రాక్టు ఉద్యోగులు తమ డిమాండ్ల సాధన కోసం నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో తమ్మినేని సీతారాం, ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ పాల్గొని వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ, సంవత్సరాల తరబడి సేవలందిస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు భద్రత లేకుండా కొనసాగించడం ఆందోళనకరమన్నారు.ప్రజారోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న వారి సమస్యలను ప్రభుత్వం సానుభూతితో పరిశీలించి,






పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలపై ఇప్పటికే ముఖ్యమంత్రి, మంత్రులు, రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులకు పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ఆశించిన స్పందన రాలేదని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు.జూన్ 17న విజయవాడ ధర్నా చౌక్‌లో వేలాది మంది ఉద్యోగులతో మహాధర్నా నిర్వహించామని, జూలై 6న మీడియా సమావేశం నిర్వహించి ప్రభుత్వానికి 45 రోజుల గడువు ఇచ్చామని వివరించారు. అయినప్పటికీ చర్చలకు ఆహ్వానం అందలేదని పేర్కొన్నారు. ఉద్యోగుల ప్రధాన డిమాండ్లలో భాగంగా కాంట్రాక్టు సిబ్బందిని రెగ్యులరైజ్ చేయడం, అప్పటివరకు 100 శాతం స్థూల వేతనం చెల్లించడం, విధి నిర్వహణలో మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు రూ.50 లక్షల పరిహారంతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించడం, ఈపీఎఫ్, ఆరోగ్య బీమా సదుపాయాలు కల్పించడం, అనారోగ్య సెలవులు మంజూరు చేయడం, అభ్యర్థన మరియు పరస్పర బదిలీలకు అవకాశం కల్పించడం వంటి అంశాలను ప్రభుత్వం పరిశీలించాలని కోరారు. ప్రభుత్వం ఇకనైనా స్పందించి కాంట్రాక్టు ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి, వారికి మరియు వారి కుటుంబాలకు ఉద్యోగ, ఆర్థిక భద్రత కల్పించాలని తమ్మినేని సీతారాం కోరారు. ఉద్యోగుల పోరాటానికి తన మద్దతు ఉంటుందని భరోసా ఇచ్చారు.

# విప్లవ వేగుచుక్క చేగువేరా 59 వర్ధంతి నివాళి

**ప్రపంచ పోరాటాలకు చిహ్నం చేగువేరా**

**బేతంచెర్ల:అక్టోబర్9(ప్రజా జ్యోతి)** బేతంచర్ల పట్టణంలోని సీపీఐ కార్యాలయం నందు ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో చేగువేరా 59వ వర్ధంతి సమావేశాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ మండల కార్యదర్శి భార్గవ్.యన్నా మండల సహాయ కార్యదర్శి తాలూకా తిరుమలేష్, డి. దస్తగిరి హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు అనంతరం మాట్లాడుతూ.......1928 జూన్ 14న అర్జెంటీనా దేశంలోని రొసారియా పట్టణంలో జన్మించి బ్యూనాస్ ఎయిర్స్ యూనివర్సిటీలో మెడిసిన్ పూర్తిచేసిన అనతికాలంలోనే లాటిన్ అమెరికా తిరిగి అక్కడున్న ప్రజలందరి బతుకులు మార్చడం కోసం ఏ వైద్యం చేయగలం, ఏ మెడిసిన్ ఇవ్వగలం అంటూ మదనపడుతున్న సమయంలోనే 1955 మెక్సికోలో క్యూబా ప్రవాస విప్లవకారుడు ఫైడల్‌కాస్ట్రోతో పరిచయం ఏర్పడింది. క్యూబా విప్లవంలో డాక్టర్‌గా చేరాడు. దోపిడీకి గురవుతున్న ప్రజలకు విప్లవాత్మక మెడిసిన్ అవసరమని భావించి విప్లవకారుడిగా పరిణితి చెంది విప్లవ గెరిల్లా దళానికి నాయకుడయ్యాడు. క్యూబా స్వాతంత్ర్యం కోసం అస్తమా వ్యాధిని సైతం లెక్కచేయకుండా చే నిజమైన గెరిల్లా నాయకుడయ్యాడు.1959లో ఆవిష్కృతమైన స్వాతంత్ర్య క్యూబాలో చేగువేరా పరిశ్రమల మంత్రిగా, జాతీయ బ్యాంకు అధ్యక్షుడిగా, ప్రణాళిక సంఘం అధ్యక్షుడిగా, రక్షణ కేంద్రాల అధిపతిగా, ఆర్థిక, మైత్రీ బృందాల సభ్యులుగా ఎన్నో బాధ్యతలు తన 39 ఏండ్ల ప్రాయంలోనే నిర్వహించాడు. అయితే తన కాలం కంటే ముందున్నవారు దార్శనికులు, అందరి అభిమానాన్నీ చూరగొన్నవారు అగ్రనాయకులు, సవాళ్లు సమరాల్లో ముందున్నవాళ్ళు సాహసికులు అంటారు. ఈ మూడింటికీ చేగువేరా అచ్చుగుద్దినట్టు సరిపోతాడు. అయినప్పటికీ నిరంతర సాహసికుడిగానే వెలుగొందుతుంటాడని అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఎందుకంటే ఎన్ని పదవులున్నప్పటికీ అన్నింటినీ వదిలేసి తను అత్యంత ఇష్టపడే స్నేహితుడు కాస్ట్రో, క్యూబా ప్రజలకూ 1965లో వీడ్కోలు పలికి ఎన్నో దేశాలు తిరిగాడు. సైనిక ప్రభుత్వం చేత ఎంతో ఘోరంగా పీడింపబడుతున్న బొలీవియా దేశ ప్రజలను విముక్తం చేసే బాధ్యతను భుజానికేసుకుని కమ్యూనిస్టు గెరిల్లా దళాన్ని స్వయంగా తయారు చేసుకుని విప్లవోద్యమాన్ని నిర్మించి నాయకత్వం వహించాడు. తన విప్లవ గెరిల్లా మేధస్సుతో పరిమితమైన యాభైమంది గెరిల్లాలతో 1800మంది కల్గిన బొలీవియా నియంత సైన్యాలను గడగడలాడించాడు. ఆ క్రమంలోనే దుర్మార్గమైన అమెరికా సి.ఐ.ఎ ఆయుధ సంపత్తుంతా రంగంలోకి దిగి 1967 అక్టోబర్ 9న బొలీవియా పర్వతశ్రేణుల్లో నుంచి చేగువేరా పయనమై.. చే ప్రపంచమంతా విప్లవోద్యమాన్ని నిర్మించాలన్న ఆయన ఆలోచనను తట్టుకోలేక అమెరికా సామ్రాజ్యవాదులు కుట్రపన్నిచేను అంతమొందిం చారు. అయినా అమెరికాకు ఆశాభంగం తప్పలేదు. తత్ఫలితంగానే చేగువేరా నేల నలుదిక్కులా పయనించాడు. ప్రజల నరాల్లో చైతన్యమై ప్రవహించాడు.రగిలే అగ్నికణమయ్యాడు. చేగువేరా జీవిత చరిత్ర వందభాషల్లోకి అనువాదమైంది. లాటిన్ అమెరికా నుంచి యూరప్ ఖండం వరకు, ఆసియా ఖండం నుంచి ఆఫ్రికా ఖండం వరకు జరిగే ప్రతీ ఉద్యమ చిహ్నం చే రూపమే. యుద్ధం... యుద్ధం... అని ఊగిపోతున్న అనేకమందికి 1964లో ఐక్యరాజ్యసమితి సదస్సులో చే మాట్లాడిన మాటలు కనువిప్పు కల్గిస్తాయి. ఈ నేల మీద జరిగే ప్రతి యుద్ధం మాటున అమెరికా సామ్రాజ్యవాదుల ప్రోత్సాహం, ప్రాద్బలం వుంటుంది. అది మామూలు సందర్భాల్లో చేసుకునే వ్యాపారం కంటే వెయ్యి రెట్లు ఎక్కువ వ్యాపారం యుద్ధ సమయంలో చేసుకుంటుంది. సహజ వనరులు, దేశ సంపద దోపిడీ ఎక్కువగా జరుగుతుంది. ఫక్తు వ్యాపార దృష్టితోనే శ్వేతసౌధం యుద్ధాలను ప్రేరేపించి ఆయుధాలు అమ్ముకుంటోంది. ప్రపంచ దేశాలన్నింటా శాంతి సహజీవనం సాగించాలనే మార్క్సిస్టులుగా మేము ప్రపంచశాంతిని ప్రేమిస్తాం. అందుకే అమెరికా కుట్రల కవ్వింపు చర్యల్లో పడి మూడో ప్రపంచ దేశాలు తమని మృత్యు కుహరంలోకి నెట్టుకోవద్దు..! అని చెప్పిన విషయాన్ని మన దేశ పౌరులతోపాటు పాలకులు కూడా గమనించాల్సిన అవసరం నేడున్నది. చావుకు ఎన్నడూ భయపడని మహోన్నత వ్యక్తిత్వం చేగువేరాది. చావునోట్లోకెళ్ళి చావునే చీల్చి చెండాడిన ధీరోదాత్తుడు. అందుకే ప్రపంచంలో ఎక్కడ పోరాటం జరుగుతుందో అక్కడ సమాజాన్ని మరింత ఎరుపెక్కించడం కోసం పోరాడి చనిపోవడమే అరుదైన గౌరవం అంటాడు. ఆ నేపథ్యంలోనే మార్క్స్ కోరిన అంతర్జాతీయ విప్లవకారుడు, ధిక్కార స్వరం జాషువా అన్న విశ్వనరుడు చేగువేరా..! అయ్యాడు. కాబట్టే చే ఇవాళ ప్రపంచ యువతకు ఐకాన్ అయ్యాడు. ఆడా మగా అన్న తేడాలేకుండా అందరి గుండెల్లో స్ఫూర్తి నింపుతున్నాడు. చే అంటే ఎవరో తెలియకుండానే ఫ్యాషన్‌గా స్వీకరించినోడు రేపైనా, ఆ పైనెప్పుడైనా చేగువేరా గురించి తెలుసుకో కుండా వుండలేడు. అలా తెలుసుకున్న నాడు, తెలుసుకున్నవారు ఇక మీదట వారిలా వుండలేరు. అన్యాయాన్ని అణుమాత్రం కూడా సహించలేని గుణం వారిని ఆవహిస్తుంది. వారు అనుక్షణం ప్రశ్నిస్తూ పయనిస్తుంటారు. మోకాళ్ళ మీద కూర్చొని వున్నవారు కూడా అబద్ధంపై, అన్యాయంపై నిటారుగా నిలబడి కలబడతారు. అలా చేసినప్పుడే వారు చేగువేరా మిత్రులవుతారని అన్నారుకార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు మధు, రమేష్ రెడ్డి, గౌరీ ఉదయ్,దేవరాజు,గోపి,శేషాద్రి, రాముడు, శివ, హమీద్, సమీర్, రసూల్, జగన్, రామ్ కిషోర్, రాజేష్, వినోద్, మణితేజ, భరత్.తదితరులు పాల్గొన్నారు




## మండల కమిటీ ఎన్నిక



**గాలివీడు -ప్రజాజ్యోతి** గాలివీడు మండలం లో ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ ఫెడరేషన్ మండల కమిటీ సమావేశం ఆ శాఖ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం లో నూతన మండల కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షులు గా ప్రధాన కార్యదర్శి గా పవన్ కుమార్, ఉపాధ్యక్షులు చరణ్ సాయి ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నిక అయినా వారు మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థుల సమస్యలపై పోరాడతాము అని తెలియచేసారు.వారికి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నియామక పత్రాలు అందించడం జరిగింది.

## పండితవిల్లూరులో అంతర్జాతీయ బాలికల దినోత్సవం.



**పోడూరు. ప్రజాజ్యోతి. అక్టోబర్ 9. మండలంలోని** పండితవిల్లూరు జడ్ పి హైస్కూల్లో అంగన్వాడీ ప్రాజెక్ట్ అధికారి సి హెచ్ ఇందిర పర్యవేక్షణలో శుక్రవారం అంతర్జాతీయ బాలికల దినోత్సవం జరిపారు.ఈ కార్యక్రమంలో ఐ సి డి యస్ సూపర్ వైజర్ హసీనా మాట్లాడుతూ కిషోర్ బాలికలు సరైన పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. చదువు మీద శ్రద్ధ పెట్టి తల్లిదండ్రులకి గురువులకి మంచి పేరు తీసుకురావాలనన్నారు. కిశోర బాలికలకు గుడ్ టచ్, బాడ్ టచ్ లను వివరించారు.ఈ కార్యక్రమానికి ఎ సి డి పి ఒ పి నాగ రత్నం ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి కిరణ్మయి యమ్ యస్ సుబ్బలక్ష్మి ,ఏఎన్ఎం కనకదుర్గ ,ఆశా,జ్యోతి అంగన్వాడి కార్యకర్తలు భాగ్యలక్ష్మి ,సుజాత గంగావతి తదితరులు పాల్గొన్నారు.

## దేవరగట్టు బన్ని ఉత్సవాలకు ముమ్మర ఏర్పాట్లు

**పారిశుధ్యం,విద్యుత్ వెలుగుల ఏర్పాట్లపై అధికారుల ప్రత్యేక దృష్టి**




**హోళగుంద, అక్టోబర్ 9, ప్రజా జ్యోతి న్యూస్ –** ప్రసిద్ధ దేవరగట్టు బన్ని ఉత్సవాలను దృష్టిలో ఉంచుకొని పారిశుధ్య నిర్వహణ, లైటింగ్ ఏర్పాట్లను పరిశీలించేందుకు ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శులు (పిడిఓలు) దేవరగట్టును సందర్శించారు.ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, ప్రధాన మార్గాలు, వీధుల్లో తగినంత వెలుతురు ఉండేలా చూడటం వంటి అంశాలపై అధికారులు దృష్టి సారించారు. పారిశుధ్య పనులు, లైటింగ్ ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ ఉత్సవాల సందర్భంగా అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టారు.బన్ని ఉత్సవాలు ప్రశాంతంగా, సజావుగా జరిగేలా సంబంధిత శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సయ్యద్ ఉమర్, డిప్యూటీ ఎంపీడీవో చక్రవర్తి, ఆయా గ్రామాల పి డి ఓ లు పాల్గొన్నారు.

## ఐలు జాతీయ అధ్యక్షుడు బికాష్ రంజన్ భట్టాచార్య నివాసంపై దాడి: పిఠాపురంలో న్యాయవాదుల తీవ్ర నిరసన



**పిఠాపురం (ప్రజా జ్యోతి)** ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) అఖిల భారత అధ్యక్షులు, సీనియర్ అడ్వకేట్ బికాష్ రంజన్ భట్టాచార్య కోల్‌కతా నివాసంపై జరిగిన దాడిని నిరసిస్తూ శుక్రవారం పిఠాపురం ఐలు యూనిట్ ఆధ్వర్యంలో న్యాయవాదులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. గురువారం తెల్లవారుజామున గుర్తుతెలియని దుండగులు భట్టాచార్య నివాసంపై బాటిళ్లు విసిరి, కిటికీ అద్దాలను పగులగొట్టడమే కాకుండా, సీసీటీవీ కెమెరాలను ధ్వంసం చేసి బెదిరింపులకు పాల్పడటంపై న్యాయవాదులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఐలు జిల్లా ఉపాధ్యక్షులు గుదిమెళ్ళ శ్రీభాస్కరాచార్యులు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యానికి, అణచివేతకు వ్యతిరేకంగా నిర్భయంగా పోరాడుతున్న ఒక గొంతును నులిమివేయడానికి జరిగిన పిరికిపందల చర్యగా ఈ దాడిని అభివర్ణించారు. న్యాయవాదులు తమ వృత్తిని స్వతంత్రంగా నిర్వహించే స్వేచ్ఛపై జరిగిన దాడిగా దీనిని ఐలు తీవ్రంగా ఖండిస్తోందని స్పష్టం చేశారు.పిఠాపురం బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొంగు నూకరాజు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలు తెలపడం పౌరుల ప్రాథమిక హక్కు అని, అటువంటి హక్కును కాలరాయాలని చూడటం దారుణమన్నారు. భేదాభిప్రాయాలపై గళమెత్తుతున్న ఐలు జాతీయ అధ్యక్షుడు బికాస్ రంజన్ భట్టాచార్య ఇంటిపై దాడి చేయడాన్ని ప్రతి ఒక్కరూ ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో ఐలు పిఠాపురం యూనిట్ అధ్యక్షులు రావుల రమణారావు, గౌరవాధ్యక్షులు పార్థసారథి, కోశాధికారి దాసరి రమేష్ బాబు, సీనియర్ న్యాయవాదులు జి. పి.వి. సత్యనారాయణ, బ్రహ్మాజీ, బోనం లక్ష్మి, గుబ్బల విక్టర్ పాల్, వేలంగి వెంకటేష్, ప్రకాశరావు, ఎన్. కృష్ణవీణ తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్సీపి మరియు వామ పక్షాల ఆధ్వర్యంలో మూడవరోజు కొనసాగిన నిరవధిక నిరాహార దీక్ష







**కౌతాళం,అక్టోబర్ 09 ప్రజా జ్యోతి** మంత్రాలయం నియోజక వర్గం, కౌతాళం మండలం వైయస్సార్సీపి మంత్రాలయం ఎమ్మెల్యే వై బాలనాగరెడ్డి ఆదేశాల మేరకు కౌతాళం కరువు మండలంగా ప్రకటించాలని వైయస్సార్సీపి మరియు వామ పక్షాల సిపిఎం మరియు రైతు కూలీ సంఘం నాయకులు ఆధ్వర్యంలో మూడువ రోజు అనగా శుక్రవారం(9-10-2026) నిరవధిక నిరాహార దీక్ష విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఏ వెంకటరామరెడ్డి ఏకంబరం రెడ్డి,వైస్ ఎంపీపీ బుజ్జి స్వామి మాజీ సర్పంచులు అవతారం, పాల్ దినకర్,తోవి నరసప్ప, బాపురం గురునాథ రెడ్డి,వడ్డే రాము,సక్రి తిక్కయ్య,సిపిఎం నాయకులు మల్లయ్య, ఈరన్న,మారెప్ప,ఎరిగేరి వీరేష్, మరియు రైతు కూలి సంఘం నాయకులు జగదీష్, నాగేంద్రప్ప, మా భాష, వీరన్న, రమేష్,లింగన్న,ఉప్పరహాల్ పెద్ద లింగన్న, రాందాస్ రెడ్డి, పరమేష్,ముకన్న,జైపాల్, దేవరెడ్డి, రాగప్పా, సులేకేరి ఆదిరెడ్డి, చూడి రమేష్, నాగరాజు, ఉచ్చప్ప, తాయన్న, వీరభద్ర గౌడ్,చిరతపల్లి నర్సింహులు, కుంబులూరు అనిల్ కుమార్,కౌతాళం వడ్డే రాముడు, సక్రి తిక్కయ్య, గోతులతోడ్డి అనుమేష, వెంకటరామరాజు,అబ్దుల్ సమ్మద్,వడ్డే చిన్న ఉసేని, లింగారెడ్డి, కరణి మాజీ సర్పంచ్ గోవిందు,డింగి రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# గుంతకల్లు, గుత్తి, బళ్లారి జాతీయ రహదారుల పనులను వెంటనే పూర్తి చెయ్యాలి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్




**గుంతకల్లు అక్టోబర్ 9 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు, గుత్తి, బళ్ళారి జాతీయ రహదారి పనులను పది సంవత్సరా లుగా నిలిచిపోయాయని వెంటనే పూర్తి చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్ ప్రభుత్వం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక బీరప్ప గుడి సర్కిల్ లో సిపిఐ, కాంగ్రెస్ , బీఎస్పీ జాతీయ రహదారిపై నిర్బంధం చేసి నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షతగా సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్ఎండీ గౌస్ వ్యవహరిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేంద్ర, బీఎస్పీ పార్టీ నాయకులు రాధాకృష్ణ, హాజరై వారు మాట్లాడుతూ గుంతకల్లు గుత్తి బళ్లారి జాతీయ రహదారులు వెంటనే పనులను పూర్తిచేయాలని అదేవిధం గా హనుమాన్ సర్కిల్ నందు ఫ్లై ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని అన్నారు. పట్టణంలోకి పెద్ద లారీలు వస్తున్నందువల్ల మొన్న ఒక వ్యక్తి మరణించడం జరిగిందని అన్నారు. ఉదయం పూట లారీలను పట్టణంలో ప్రవేశించకుండా రాత్రి పది గంటల తర్వాత లారీలను పంపాలని అన్నారు. ఇలాంటి ప్రమాదాలు జరుగుతాయని ఉద్దేశంతో పది సంవత్సరాల క్రితం ఊరి బయట హైవేను ఏర్పాటు చేశారు కానీ సంవత్సరాలు కాలం అవుతున్న కూడా హైవే పనులు ఎక్కడ పనులు అక్కడ ఉన్నాయని ఆయన మండిపడ్డారు. హనుమాన్ సర్కిల్లో ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించాలని, పెండింగ్లో ఉన్న హైవే పనులు సకాలంలో పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రాణాలు పోయినాయి దానికి పూర్తి బాధ్యత అధికారులే వహించాలని అన్నారు. దసరా పండగ పోయిన తర్వాత ప్రభుత్వం చొరవ చూపి హైవే పనులు చేయాలని అలా చేయలేని పక్షాన అఖిలపక్ష పార్టీలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించడం అయినది. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు బి గోవిందు, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు బి మహేష్, సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు దేవేంద్ర, సిపిఐ మండల కార్యదర్శి రాము రాయల్, సిపిఐ పట్టణ సహకార దర్శి మురళి, ఏఐటియుసి మండల కార్యదర్శి అధ్యక్షు లు దాసరి శీన, ఈశ్వరయ్య, ప్రజానాట్య మండలి జిల్లా నాయకులు కుల్లాయప్ప, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఆలమ్ నవాజ్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ నబి రసూల్, జిల్లా జనరల్ సెక్రెటరీ ఖాదరవల్లి, సీనియర్ నాయకులు బీసీ సెల్ చైర్మన్ గోపాల్ కాంగ్రెస్ కార్యకర్తలు నరసప్ప, కృష్ణప్ప,షబ్బీర్ భాష, బిఎస్పి నాయకులు నరసన్న శ్రీనివాసులు, ఎర్ర స్వామి, లాలప్ప, మస్తానప్ప, కాంతప్ప, కృష్ణయ్య, సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్న గుడ్డు పెద్ద మోసం

చిన్న గుడ్డులో పోషకాలు తక్కువతో పిల్లల ఎదుగుదలకు శాపం

అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాల విద్యార్థులకు అందించే గుడ్లలోనూ కాంట్రాక్టర్లు కక్కుర్తి

గుడ్డు బరువు 45-52 గ్రాములుండాలని నిబంధన

ఆయా కేంద్రాలకు చేరుతున్నవి 25-28 గ్రాముల్లోపే తక్కువ ధరకు కొనుగోళ్లు

నెలలో 3 సార్లు రవాణా చేయాల్సి ఉండగా.. ఒకటి, రెండుసార్లతో సరిపెడుతున్న కాంట్రాక్టర్లు

ఎక్కువ రోజులు నిల్వ ఉండి పోవడంతో కుళ్లిపోతున్న గుడ్లు

**గుంతకల్లు అక్టోబర్ (ప్రజా జ్యోతి):** అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, విద్యార్థులకు అందించే గుడ్లలోనూ ఒక కాంట్రాక్టర్లు కక్కుర్తి చూపుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా తక్కువ బరువు కలిగిన గుడ్లు సరఫరా చేస్తూ మోసానికి పాల్పడుతున్నా రు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలకు సరఫరా చేయాల్సిన గుడ్డు బరువు 45-52 గ్రాములు ఉండాలి. కానీ, క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తే గుడ్డు బరువు 25-28 గ్రాములు మించట్లేదు. గుంతకల్లు నియోజకవర్గం వ్యాప్తంగా ప్రతి నెలా గుడ్లను కాంట్రాక్టర్లు సరఫరా చేస్తున్నారు. గతానికి భిన్నంగా ఒక కాంట్రాక్టర్ అన్ని అంగన్వాడి, పాఠశాలలకు గుడ్లు అందిస్తున్నారు. ఒక్కో గుడ్డుకు ప్రభుత్వం నిర్ణీత నిబంధనలు పాటించకపోవ డంపై విమర్శలు వ్యక్తమవు తున్నాయి.ఇది చిన్న గుడ్డు కోడి గుడ్డులో చిన్నది, పెద్దది అనే తేడా ఏంటి? కాంట్రాక్టర్లు చిన్న గుడ్లనే మాత్రమే ఎలా సేకరిస్తున్నారు? అంటే.. దీని వెనుక పెద్ద తతంగమే సాగుతోందన్న సమాధానం వస్తోంది. సాధారణంగా కోళ్లకు అందించే దాణా, వాటి రకాన్ని బట్టి 18-20 వారాల్లో గుడ్డు పెట్టే దశ మొదలవుతుంది. కోడి జీవిత కాలం 100 వారాలనుకుంటే.. 500 రోజులపైగా గుడ్లు పెడుతుంది. 23-25 వారాల వయస్సున్న కోళ్లు పెట్టే గుడ్డు బరువు 30-35 గ్రాములలోపే ఉంటుంది. ఇలా ప్రతి కోడి దాదాపు 35 నుంచి 40 రోజుల పాటు చిన్నసైజులో ఉండే గుడ్లను పెడతాయి. పౌల?ట్ర పరిభాషలో వీటిని బుల్లెట్ గుడ్లుగా వ్యవహరిస్తారు. సాధారణ గుడ్డుతో పోల్చితే.. వీటి (ప్రీమెచ్యూర్ఎగ్)లో పోషకాలు తక్కువగా ఉంటాయి. కోడి పెరుగుతున్న కొద్దీ గుడ్డు బరువు 50-60 గ్రాములకు చేరుతుంది. డిమాండ్ దృష్ట్యా వీటిని ఢిల్లీ, ముంబైతోపాటు విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు. మార్కెట్లో అంతగా డిమాండ్ లేని చిన్న సైజు గుడ్లను కాంట్రాక్టర్లు తక్కువ ధరకు సేకరించి.. అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలకు తరలిస్తు న్నారు. ప్రభుత్వం కచ్చిత మైన మార్గదర్శకాలను పేర్కొన్నా.. అధికారులు చూసీచూడనట్టు వ్యవహ రిస్తుండడంతో ఇలాంటి అక్రమాలకు అడ్డుకట్ట పడడం లేదు. కొన్నిచోట్ల అధికారులు అభ్యంతరం చెప్పినా..కాంట్రాక్టర్లు వారి మాటలు పెడచెవిన పెడుతున్నారనే ఆరోపణలు న్నాయి. అంతేకాదు.. ప్రతి పది రోజులకు ఒకసారి చొప్పున నెలలో మూడు సార్లు ఆయా కేంద్రాలకు గుడ్లను సరఫరా చేయాల్సి ఉండగా.. ఆ



నిబంధనకూ కాంట్రాక్టర్లు తూట్లు పొడుస్తు న్నారు. రవాణా ఖర్చు తగ్గించుకోవడానికి ప్రతి నెలా ఒకటి, రెండు విడతల్లోనే గుడ్లు సరఫరా చేసి చేతులు దులుపు కొంటున్నారు. దీంతో విద్యార్థులకు అందించే సమయానికి కొన్ని గుడ్లు పాడైపోతున్నాయి. దీంతో ఫుడ్పాయిజన్ జరిగి విద్యార్థులు ఆస్పత్రుల పాలవుతున్నారు. కాంట్రాక్టర్లు పట్టించుకోవడం లేదు. గుడ్ల బరువు, నాణ్యతను తనిఖీ చేయాల్సిన మహిళా శిశు సంక్షేమ శాఖ, ఎంఈఓ అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారన్న విమర్శలు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వ్యక్తమవుతు న్నాయి.

## ప్రపంచ తపాలా దినోత్సవం సందర్భంగా తపాలా సిబ్బందికి సత్కారం

**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. అక్టోబర్ 9.** ప్రపంచ తపాలా దినోత్సవాన్ని పురస్కరించుకుని యునైటెడ్ కాపు సర్వీస్ క్లబ్, యునైటెడ్ కాపు వనిత క్లబ్ ఆధ్వర్యంలో పాలకొల్లు హెడ్ పోస్ట్ ఆఫీస్లో తపాలా దినోత్సవ వేడుకలు జరిపారు. ఈ వేడుకలలో హెడ్ పోస్ట్ మాస్టర్ గాజులపాటి సూర్యనారాయణను పోస్టుమాన్లు వాసా కుమారస్వామి, మేడపాటి కరుణానిధి, పేకేటి సురేఖ, అడపా శ్రావణిలను సత్కరించారు. క్లబ్ సభ్యులు కొట్టి భాస్కరరావు సేకరించిన పాత పోస్ట్ కార్డులు, ఉత్తరాలు, తపాలా స్టాంపుల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో క్లబ్ గవర్నర్ పెనుమాక రామ్మోహనరావు అధ్యక్షులు సంగినీడి రంగారావు,వనిత క్లబ్ అధ్యక్షురాలు దేవరపు కాంచనమాల ,జక్కంపూడి మదన్ మోహన్, గంధం యేసుపాదం, కోశాధికారి శిరిగినీడి రాంబాబు, ఫౌండర్ పోకల రాము, వనిత క్లబ్ కార్యదర్శి సిద్ధిరెడ్డి శైలజారాణి, కోశాధికారి తోట గాయత్రి, క్లబ్ సభ్యులు తపాలా కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.




## గుంతకల్లు మిలీనియం స్కూల్ నందు అమ్మవారి వేషధారణ



**గుంతకల్లు అక్టోబర్ 9 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని దోనముక్కల రోడ్డు నందు గల మిలీనియం స్కూల్ నందు శుక్రవారం దసరా మహోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. నేటి నుండి పాఠశాలలకు దసరా సెలవులు ప్రారంభం కానుండడంతో, పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో అమ్మవారి ప్రత్యేక అలంకరణ, సరస్వతి పూజ, గణపతి పూజ, దసరా పూజా కార్యక్రమం ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ వేడుకల్లో విద్యార్థినీ, విద్యార్థులు బాల బాలికలు ఉపాధ్యాయులు కూడా పాల్గొన్నారు. అధిక సంఖ్య లో సాంప్రదాయ. దుర్గ వేషధారణలో దుస్తులలో పాల్గొని, అమ్మవారికి పూజలు చేసి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెడ్ అయిన రంగేశ్వర్ రెడ్డి, ప్రిన్సిపాల్ ధనలక్ష్మి పాల్గొని విద్యార్థులకు దసరా పండుగ విశిష్టతను వివరించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఓటర్ల జాబితా సవరణలో నిబంధనలు పక్కాగా పాటించాలి

ఫారం-6, 7, 8 దరఖాస్తుల పరిశీలనలో నిర్లక్ష్యం వద్దు

**రికార్డుల నిర్వహణలో లోపాలు సరిచేయాలి.. అధికారులకు రోల్ అబ్జర్వర్ ప్రశాంతి సూచనలు**



**నంద్యాల జిల్లా: బ్యూరో అక్టోబర్ 9(ప్రజా జ్యోతి)** ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో భాగంగా దరఖాస్తుల పరిశీలన, రికార్డుల నిర్వహణలో ఎన్నికల సంఘం నిబంధనలను కచ్చితంగా పాటించాలని రోల్ అబ్జర్వర్, రిహాబిలిటేషన్ అండ్ రీసెటిల్మెంట్ డైరెక్టర్ ప్రశాంతి సంబంధిత అధికారులకు సూచించారు. శుక్రవారం డోన్ నియోజకవర్గం లో పర్యటించిన ఆమె ఫారం-6, ఫారం-7, ఫారం-8 ద్వారా అందిన దరఖాస్తులను, వాటికి సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి ధ్రువీకరించారు. ఈ సందర్భంగా దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన, రికార్డుల నిర్వహణకు సంబంధించిన విధానాలను సమీక్షించారు. రికార్డుల నిర్వహణలో గుర్తించిన లోటుపాట్లను వెంటనే సరిదిద్దేందుకు సంబంధిత ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు (ఈఆర్ఓలు) తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి దరఖాస్తును నిశితంగా పరిశీలించాలని, దరఖాస్తులకు సంబంధించిన ఆధారాలను సక్రమంగా నమోదు చేసి రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలని ప్రశాంతి స్పష్టం చేశారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని, నిబంధనల ప్రకారం అన్ని దశల్లోనూ జాగ్రత్తలు పాటించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో డోన్ ఆర్డీఓ నరసింహులు, సంబంధిత ఏఈఆర్ఓలు, ఇతర ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

## వుషు క్రీడల్లో కమరాజుపేట విద్యార్థుల పతకాల పంట

**రాష్ట్రస్థాయిలో మూడు బంగారు, నాలుగు రజత పతకాలు**

**జాతీయస్థాయి పోటీలకు ముగ్గురు విద్యార్థుల ఎంపిక**

**విజేతలకు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఘన సత్కారం**



**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) అక్టోబర్ 09:** 70వ ఎస్ జి ఎఫ్ ఐ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) అండర్--19 రాష్ట్రస్థాయి వుషు క్రీడా పోటీల్లో (జెడ్ పి హెచ్ ఎస్ ప్లస్ కమరాజుపేట) పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి పతకాల పంట పండించారు. మూడు బంగారు పతకాలు, నాలుగు రజత పతకాలు సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు.

**బంగారు పతక విజేతలు**

అండర్--19 విభాగంలో --70 కేజీల కేటగిరీలో సిరిగిరి బాలశ్రీ, --48 కేజీల విభాగం లో కన్నాటి భాను, --52 కేజీల విభాగంలో కన్నాటి భవాని బంగారు పతకాలు సాధించారు

**రజత పతక విజేతలు**

అండర్--19 విభాగంలో --65 కేజీల కేటగిరీలో వేముల జాహ్నవి దీప సృజన, --60 కేజీల విభాగంలో సిరిగిరి దమయంతి జాహ్నవి, --45 కేజీల విభాగంలో గడ్డం సింధు రజత పతకాలు సాధించారు. అండర్--17 విభాగంలో --52 కేజీల కేటగిరీలో ఉప్పుల శివ దివ్య రజత పతకాన్ని కైవసం చేసుకున్నారు.

**జాతీయస్థాయి పోటీలకు ముగ్గురి ఎంపిక**

రాష్ట్రస్థాయి పోటీల్లో బంగారు పతకాలు సాధించిన సిరిగిరి బాలశ్రీ, కన్నాటి భాను, కన్నాటి భవాని జాతీయస్థాయి వుషు క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించారు. ఈ సందర్భంగా విజేత విద్యార్థులను జగ్గంపేట శాసనసభ్యులు శ్రీ జ్యోతుల నెహ్రూ ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట ఏఎంసీ చైర్మన్ శ్రీ అడపా భరత్ కుమార్, పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీ నాగేంద్ర కుమార్, ఎస్ఎంసీ చైర్మన్ పెనుగొండ వైదేహి, ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులు ఎం. మనీష్, కే. సురేష్, సుధారాణి తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. జాతీయస్థాయి పోటీల్లోనూ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మరిన్ని పతకాలు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. విద్యార్థుల విజయంపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,